# జర్నలిస్టులకు తోడు నీడగా ఉంటా

- జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు కృషి చేస్తా.
- గెట్ టుగెదర్ కార్యక్రమంలో ఎమ్మెల్యే కూనంనేని



2 లో..

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
బుధవారం 06, మార్చి 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం



# సింగరేణి షాపింగ్ కాంప్లెక్స్‌కు మహర్దశ కలిగేనా..

- రేకుల షెడ్‌లకు బదులు పక్కా భవనాలు నిర్మించాలి
- యాజమాన్యానికి వినతిపత్రం అందించిన ఎమ్మెల్యే కూనంనేని
- గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ఉప ముఖ్యమంత్రి భట్టి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) - ప్రభుత్వరంగ సంస్థ అయిన సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో కొత్తగూడెంలోని యంజి రోడ్‌లో గల షాపులను మరమత్తులకు బదులు పక్కా భవనాలు నిర్మించి ఆ షాపులకు మహర్ధశ కలిగేనా.... అన్న ప్రచారం జరుగుతుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలోని ప్రధాన వ్యాపార కూడలిగా ఉన్న యంజిరోడ్‌లో సింగరేణి యాజమాన్యం 70, 80 సంవత్సరాల క్రితం వ్యాపారాలు నిర్వహించుకునేందుకు 60 షాపులను నిర్మించడం జరిగింది. సంస్థలో కార్మికవర్గం అధికసంఖ్యలో పనిచేస్తున్న నేపథ్యంలో కార్మికులకు ఉద్యోగులకు నిత్యవసర సరుకులతో పాటు ఇతర వస్తువులను కొనుగోలు చేసుకునేందుకు వీలుగా షాపులను ఏర్పాటు చేయడం జరిగింది.



2 లో..

## మున్సిపాలిటీల ఆదాయ, వ్యయాల నిర్వహణకు బడ్జెట్ ప్రణాళికలు రూపొందించాలి



2 లో..

### జిల్లా కలెక్టర్ ప్రియాంక అల

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) - మున్సిపాల్టీల ఆదాయ, వ్యయాల నిర్వహణకు బడ్జెట్ ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అల మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశపు హాలులో 2024-25 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ రూపకల్పన, పట్టణ ప్రగతి అంశాలపై మున్సిపల్ చైర్మన్లు, పట్టణ ప్రగతి ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, డిఈలు, పారిశుధ్య అధికారులు, టిపిఓలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మున్సిపాల్టీలకు వచ్చే ఆదాయ వ్యయాలను బేరీజు వేసి ఎటువంటి పొరపాట్లుకు తావులేకుండా జాగ్రత్తగా బడ్జెట్ తయారు చేయాలని కలెక్టర్ సూచించారు.

## అర్హులందరికీ పథకాల లబ్ధి చేకూరేలా చర్యలు

-జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా.
-ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా గ్యారెంటీ పథకాల డాక్యుమెంట్ సేకరణ

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్)- హైదరాబాద్ నుండి విద్యుత్ శాఖ కార్యదర్శి ఎస్.ఏ.ఎం రిజ్వి సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ హెడ్, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి ప్రజా పాలన సేవా కేంద్రాల ఏర్పాటు, సాఫ్ట్ వేర్ లో వివరాల నమోదుపై జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ లతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల, డిఆర్‌డిఎ పిడి విద్యా చందన, జడ్పీ సీఈఓ ప్రసూన రాణితో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు.



2 లో..

## ఈ నెల 11న జిల్లాకు రానున్న ముఖ్యమంత్రి

### ఏర్పాట్లపై కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల సమీక్ష

కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్): ఈ నెల 11న జిల్లాలో జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన ఏర్పాట్లను కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఎస్పీ రోహిత్, ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ లతో కలిసి అన్ని శాఖల జిల్లా అధికారులతో సమావేశమయ్యారు. రామాలయ దర్శనం అనంతరం జిల్లాలోని అభివృద్ధి పనులపై రివ్యూ మీటింగ్ కు గిరిజన భవన్ లో అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.



2 లో..

# సింగరేణి షాపింగ్ కాంప్లెక్స్‌కు మహర్దశ కలిగేనా




సదరు షాపులను రేకుల షెడ్‌లతో నిర్మించారు. ఆనాటి నుండి చిన్న, మధ్య తరగతి వ్యాపారులు ఆ షాపులను కిరాయిలకు తీసుకొని తమ వ్యాపారాలను కొనసాగిస్తూ కార్మికవర్గానికి, సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా తమ వ్యాపారాలను కొనసాగిస్తూ వస్తున్నారు. సదరు షాపులు నిర్మించిన తొలినాళ్ళలో రూ. 15/-, రూ. 40/-ల చొప్పున యాజమాన్యం వేలం పాటల ద్వారా వ్యాపారులకు కేటాయించడం జరిగింది. కాలక్రమేణా కొత్తగూడెం పట్టణంలో వ్యాపార సముదాయాలు పెరగడంతో పాటు వస్త్ర వ్యాపారులు, కిరాణ షాపులు, సూపర్‌మార్కెట్‌లు కూడా పెద్ద భవనాల్లో ఏర్పాటు చేయడం జరిగింది. పెద్ద భవనాల సముదాయాల మధ్యలో సింగరేణి యాజమాన్యం ఏర్పాటు చేసిన రేకుల షెడ్‌లతో నిర్మించిన రూములు కనిపిస్తుంటాయి. అయిన వ్యాపారులు చిన్న వ్యాపారాలు చేసుకుంటున్నప్పటికి సదరు షెడ్‌లు కూలీపోకుండా యాజమాన్యంతో సంబంధం లేకుండా తమకు తామే మరమత్తులు చేసుకుంటూ తమ వ్యాపారాలను కొనసాగించుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక కొత్తగూడెంను జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయడంతో ప్రధాన వ్యాపార కూడలిగా ఉన్న యంజి రోడ్‌లో సింగరేణి షెడ్‌లతో కూడిన రూముల వలన వ్యాపార కూడలికి సరైన రూపురేఖలు కనిపించకుండా పోయాయి. దీనిని గమనించిన కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు రేకుల షెడ్‌లతో నిర్మించిన వ్యాపార




సముదాయాల స్థానంలో పక్కా భవనాలు నిర్మించి యంజిరోడ్‌కు ఒక శోభను కలిగించే విధంగా చేయాలని సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాంకు వినతిపత్రం అందించారు. సందర్భం ఏదైనప్పటికి సంస్థ ఆధ్వర్యంలో ఇటీవల 10.50 మెగా విద్యుత్ పవర్‌కు సంబంధించి సోలార్ ప్లాంట్‌ను ప్రారంభించేందుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పాటు ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని ఇతర శాసనసభ్యులు కూడా పాల్గొన్నారు. ఈ క్రమంలోనే ఎమ్మెల్యే కూనంనేని శిథిలావస్థలో ఉన్న సంస్థకు సంబంధించి వ్యాపార షెడ్‌లను తీసివేసి వాటి స్థానంలో పక్కా భవనం నిర్మించాలని వినతిపత్రం ఇవ్వడమే కాకుండా వాటి పరిస్థితిని మంత్రులకు వివరించారు. కూనంనేని విజ్ఞప్తిని దృష్టిలో ఉంచుకొని యంజిరోడ్‌లో సంస్థకు సంబంధించిన స్థలంలో పక్కా భవనాలు నిర్మిస్తే బాగుంటుంది కదా.. అని సిఎండితో చెప్పడం జరిగింది. అయితే కూనంనేని వినతి మేరకు యంజిరోడ్‌లో గల రేకుల షెడ్‌లకు బదులు పక్కా భవనాలు నిర్మించేందుకు యాజమాన్యం ముందుకు వస్తుందా.... అన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం ప్రతి మూడేళ్ళకు ఒకసారి సదరు షాపులను వేలంపాట ద్వారా వ్యాపారులకు కేటాయిస్తూ వస్తున్నారు. ఆ కాలపరిమితి పూర్తి అయిన తర్వాత అప్పటి వరకు చెల్లించిన అద్దెపై 15% మేరకు పెంచుతూ వ్యాపారుల వద్ద కిరాయిలు తీసుకోవడం జరుగుతుంది. పరిస్థితి ఇలా ఉంటే...

**– వ్యాపారులతో చర్చలు జరిపిన తర్వాతే పక్కా భవనాలు నిర్మించాలి**

సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న షాపుల్లో ప్రస్తుతం కిరాయిలకు ఉంటున్న చిన్న, సన్నకారు వ్యాపారులతో యాజమాన్యం చర్చలు జరిపిన తర్వాతనే నూతన భవన నిర్మాణాలు చేపట్టవలసిన అవసరం ఎంతైనా.. ఉంది. ఈ మేరకు వ్యాపారులు సైతం పక్కా భవనాలు నిర్మించినప్పటికి ఆ సముదాయాలు కూడా ప్రస్తుతం కిరాయికి ఉంటున్న వ్యాపారులతో చర్చించాలని తద్వారా ఆ భవనాల నిర్మాణం పూర్తి అయిన తర్వాత తమకే కేటాయించే విధంగా యాజమాన్యం చొరవ చూపాలని పలువురు కోరుతున్నారు. వ్యాపారుల అభ్యర్థన మేరకు ఎమ్మెల్యే కూనంనేని యాజమాన్యంతో చర్చించాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంది. గత 40 యేళ్ళుగా ఆయా సముదాయాల్లో వ్యాపారులు కొనసాగిస్తూ జీవనం కొనసాగిస్తున్న చిన్న, సన్నకారు వ్యాపారులకు మేలు జరిగే విధంగా ఉండాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

## జర్నలిస్టులకు తోడునీడగా ఉంటా.

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) – కొత్తగూడెం నియోజకవర్గం లో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రత్యక్షంగా తనకు తెలుసునని, జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి తీవ్రంగా కృషి చేస్తానని ,అందరికీ తోడు నీడగా ఉంటానని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం పాల్వంచ మున్సిపల్ కార్యాలయం సమావేశం హాలులో జరిగి విలేకరులతో గెట్ టుగెదర్ కార్యక్రమంలో ఎమ్మెల్యే కూనంనేని ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలంతో పాటు మిగిలిన వసతులను కల్పించేందుకు తప్పనిసరిగా కృషి చేస్తానన్నారు. విలేకరులకు అక్రిడేషన్, ఆరోగ్య సదుపాయాలతో పాటు అన్ని పనులు చేసేందుకు తీవ్రంగా కృషి చేస్తానన్నారు. పాల్వంచ మున్సిపాలిటీకి నిలిచిపోయిన ఎన్నికలను నిర్వహించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోణంనేని జిల్లా సిపిఐ కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషాను విలేకరులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాష, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, తహసిల్దార్ వినయ్ మున్సిపల్ కమిషనర్, జిల్లా మండల కార్యదర్శి వీశంశెట్టి పూర్ణచంద్రరావు, పట్టణ కార్యదర్శి జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, వీ. పద్మజ, డీ సుధాకర్, కాంగ్రెస్ నాయకులు ఎర్రంశెట్టి ముత్తయ్య నూకల రంగారావు కొండా వెంకన్న, సిపిఐ నాయకులు విశ్వేశ్వరరావు, అన్నారపు వెంకటేశ్వర్లు, శనగరపు శ్రీనివాస్ రావు, వైయస్ గిరి ఎస్కె పాషా కాంగ్రెస్ నాయకులు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ పథకాల లబ్ధి చేకూరేలా చర్యలు

ప్రజా పాలన సేవా కేంద్రాల ఏర్పాటు, ప్రజాపాలన సాఫ్ట్ వేర్ ద్వారా లబ్దిదారుల వివరాల నమోదు, అర్హులకు గ్యారెంటీ పథకాలు అందేలా తీసుకోవాల్సిన చర్యలపై విద్యుత్ శాఖ కార్యదర్శి ఎస్.ఏ.ఎం రిజ్వి పలు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా జిల్లాలోని ఎంపీడీవోలు ఎంపీలతో వీడియో కాన్ఫరెన్స్లో మాట్లాడుతూ అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి గ్యారెంటీ పథకాలు అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రజాపాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని, ప్రతి మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో, అదేవిధంగా మున్సిపాలిటీలలో అవసరమైన మేర ప్రజా పాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన కార్యక్రమం క్రింద క్షేత్రస్థాయి నుంచి స్వీకరించిన దరఖాస్తులను ఆన్లైన్ లో నమోదు చేశామని, తెల్లరేషన్ కార్డు, ఆధార్ కార్డు వివరాలు, గ్యాస్ కనెక్షన్ నెంబర్, విద్యుత్ మీటర్ నెంబర్ వివరాలు లింక్ ఉన్న దరఖాస్తుదారులకు ఇప్పటికే ప్రభుత్వం 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. గృహ జ్యోతి క్రింద ఎంపికైన లబ్ధిదారులకు జీరో బిల్లులు పంపిణీ చేస్తున్నామని, ప్రజా పాలన దరఖాస్తు సమయంలో వివరాలు సరిగ్గా నమోదు చేసుకోని దరఖాస్తు దారులు ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా సమర్పించవచ్చని ఆమె తెలిపారు. ప్రజలు తమ తెల్లరేషన్ కార్డు, ఆధార్ కార్డు, గ్యాస్ కనెక్షన్ నెంబర్, విద్యుత్ మీటర్ నెంబర్ వివరాలను తీసుకుని వచ్చి ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా గృహ జ్యోతి, రూ 500లకే గ్యాస్ సిలిండర్ పథకాలలో తమ అర్హతను పరిశీలించి వివరాలు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ప్రజా పాలన సేవా కేంద్రాల్లో వినియోగించే సాఫ్ట్వేర్ పనితీరును క్షేత్రస్థాయి సిబ్బందికి సంపూర్ణంగా వివరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. లబ్ధిదారుల ఆధార్ కార్డు, తెల్ల రేషన్ కార్డు వివరాల ద్వారా ప్రజా పాలన దరఖాస్తును గుర్తించాలని, అనంతరం తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు, గ్యాస్ కనెక్షన్ నెంబర్, విద్యుత్ మీటర్ నెంబర్ మ్యాచ్ ఐతే సదరు లబ్ధిదారులను గ్యారంటీ పథకాల క్రింద ఎంపిక చేసామని, వివరాలు మ్యాచ్ కాని పక్షంలో మరోసారి సరైన వివరాలు నమోదు చేయాలని అన్నారు. తెల్ల రేషన్ కార్డు వివరాలను ముందుగా వ్యాలిడేట్ చేయాలని, ముందస్తుగా తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారినిగా గుర్తించిన తర్వాత సదరు దరఖాస్తుదారులు అందించే గ్యాస్ కనెక్షన్ నెంబర్ వివరాలు, విద్యుత్ మీటర్ నెంబర్ వివరాలు వ్యాలిడేట్ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఏ పిడి విద్యా చందన, జెడ్పీ సిఈఓ ప్రసూన రాణి,ఎం.పి.డి.ఓలు, మునిసిపల్ కమిషనర్‌లు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీల ఆదాయ, వ్యయాల నిర్వహణకు బడ్జెట్ ప్రణాళికలు రూపొందించాలి

ప్రతి రూపాయి లెక్క తీయాలని చెప్పారు. బడ్జెట్ ప్రకారం అజెండా తయారు చేసి కౌన్సిల్ ఆమోదం తీసుకోవాలని పేర్కొన్నారు. బడ్జెట్ రూపకల్పన చాలా ముఖ్యమని, వాస్తవికంగా ఉండాలని, ప్రిలిమినరీ ద్వారా సమగ్ర అవగాహన వస్తుందని చెప్పారు. గత సంవత్సరం డ్రెయిన్లు, రహదారులు నిర్మాణానికి కేటాయించిన నిధులు, ఖర్చుల యొక్క నివేదికలు అందచేయాలని చెప్పారు. ఇంటింటి నుండి వ్యర్థాల సేకరణ ప్రక్రియ కొత్తగూడెంలో 72, పాల్వంచలో 81, ఇల్లందులో 96, మణుగూరులో 62 శాతం జరుగుతున్నదని, తక్కువ సేకరణ జరుగుతున్న వార్డుల్లో ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని చెప్పారు. చెత్త సేకరణలో సమస్యాత్మక ప్రాంతాల్లో ఆర్పిలను భాగస్వాములను చేయాలని చెప్పారు. వార్డుల వారిగా సేకరించిన తడి చెత్తను అక్కడే వర్మి తయారు చేయు విధంగా యూనిట్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రతి వార్డులో వర్మి యూనిట్లు ఏర్పాటు కావాలని, ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఎఫ్ఎసిపిలలో గ్రీనరీ ఉండాలని, బ్రహ్మాండంగా ఉండాలని, ఫుట్పాత్లపై పాదచారులు నడిచే పరిస్థితి లేదని, పాదచారులు వెళ్లే విధంగా ఉండాలని ఆక్రమణలను తొలగించాలని ఆదేశించారు. డిఆర్ సిసిలో సక్సెస్ కం జెట్టింగ్ యంత్రాలు వినియోగించాలని, డిఆర్సిసిలలో విద్యుత్ సౌకర్యం కల్పించాలని చెప్పారు. ప్లాస్టిక్ వస్తువులు కంప్రెస్ చేయడానికి హైడ్రాలిక్ బెయిలింగ్, కన్వేయర్ బెల్టులు ఏర్పాటు చేయాలని చెప్పారు. బృహత్ పల్లె పకృతి వనాల్లో డెన్స్ ప్లాంటేషన్ చేయాలని చెప్పారు. మరణించిన వ్యక్తుల అంతిమ కార్యక్రమాల నిర్వహణకు ప్రతి మున్సిపాల్టీలో గ్యాస్ ఆధారిత దహనవాటికలు ఏర్పాటు చేయాలని చెప్పారు. క్రీడలకు మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉన్నట్లు చెప్పారు. తద్వారా మున్సిపాల్టీలకు ఆదాయం కూడా సమకూరుతుందని చెప్పారు. రహదారులు పరిశుభ్రతకు స్వీపింగ్ యంత్రాలను వినియోగించాలని చెప్పారు. సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని జాతీయ రహదారుల అధికారులకు సూచించారు. ఇట్టి సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యల యాక్షన్ టేకెన్ రిపోర్టులను తయారు చేయాలని, తదుపరి నిర్వహించే సమావేశంలో సమీక్షించనున్నట్లు కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల వివరించారు. ఈ సమావేశంలో డిఆర్ డిఏ పిడి విద్యాచందన, కొత్తగూడెం, ఇల్లందు, పాల్వంచ, మణుగూరు మున్సిపల్ కమిషనర్లు, మున్సిపల్ ఆడిట్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 11న జిల్లాకు రానున్న ముఖ్యమంత్రి

లక్ష్మీపురం గ్రామ సమీపంలో ఎంపిక చేసిన సభ స్థలంలో పూర్తిస్థాయి ఏర్పాట్లు చేపట్టాలన్నారు. రామాలయ దర్శనం, హెలిపాడ్ నిర్మాణం, సభాస్థలికి ఏర్పాట్లు వేగవంతం చేయాలన్నారు. సభకు వచ్చే ప్రజలకు అవసరమైన తాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. సభా ప్రాంగణంలో హెల్త్ క్యాంప్ ను ఏర్పాటు చేయాలని అగ్నిమాపక దళం సిద్ధంగా ఉండాలన్నారు. అనంతరం జిల్లాలో జరిగే అన్ని అభివృద్ధి పనులు పురోగతిపై ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ధరణి, ఎల్లారెస్, ప్రజా పాలనకు మొత్తం ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, దరఖాస్తు చేసుకున్నారు, ఎంతమంది అర్హులు ఉన్నారు, అన్ని వివరాలపై ప్రణాళికలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. గృహ లక్ష్మీ, గృహ జ్యోతి పథకాలకు మొత్తం వచ్చిన దరఖాస్తులు, మొత్తం లబ్ధిదారుల వివరాలను సంబంధించిన ప్రణాళికలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. విద్య, వైద్య శాఖలకు ఇప్పటివరకు మంజూరు అయిన నిధులు చేపట్టిన పనులు, మన ఊరు మనబడి, జిల్లాలోని అన్ని పాఠశాలలు అంగన్వాడీ, కేంద్రాలలో చేపట్టిన అభివృద్ధి పనులు పై నివేదికలను సిద్ధం చేయాలని అధికారులు ఆదేశించారు. శ్రీరామ నవమి నాటికి భద్రాచలం వద్ద నిర్మిస్తున్న రెండవ వంతెన పనులు పూర్తి అవ్వాలని అధికారులు నిత్యం పర్యవేక్షణ చేయాలని నేషనల్ హైవే అధికారులు ఆదేశించారు. వేసవిలో మంచినీటి సమస్యలు తలెత్తకుండా తీసుకునే సమ్మర్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని మిషన్ భగీరథ అధికారులు ఆదేశించారు. భద్రాచలం రామాలయ పరిధిలోని భూముల వివరాలు, భద్రాచల రామాలయ అభివృద్ధి కొరకు చేపట్టవలసిన అభివృద్ధి పనులు పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సిద్ధం చేయాలని రామాలయ ఈవో రమాదేవి ను కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ఆదేశించారు. నేటి సాయంత్రంలోగా అన్ని శాఖల అధికారులు అభివృద్ధి పనుల పురోగతిపై నివేదికలు సమర్పించాలని అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ఆదేశించారు. అటవీ శాఖ అధికారులు జిల్లాలో ఇప్పటివరకు ఇచ్చిన పోడు పట్టాల సంబంధించిన వివరాలను నివేదిక అందజేయాలని డీఎఫ్ కృష్ణ గౌడ్ ను ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ డిఏపిడి విద్యాచందన, డిఆర్ఓ రవీందర్ నాథ్, జిల్లా పరిపాలన అధికారి గ న్య, డిఎంహెచ్ఓ శిరీష, డీఎస్ఓ రుక్మిణి, భద్రాచలం ఆర్డీవో కే.దామోదర్‌రావు, కొత్తగూడెం ఆర్డీవో మధు, ఆర్ అండ్ బి ఈఈ అర్జున్, పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాస్, ఎక్సైజ్ సూపరిడెంట్ జానయ్య, ఇరిగేషన్ ఎస్సీ శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ గృహ జ్యోతి పథకం వర్తింప చేయాలి

**–సిపిఎం పట్టణ కార్యదర్శి లిక్కి బాలరాజు**



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– అర్హులైన ప్రజలందరికీ గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత కరెంటు ఇవ్వాలని సిపిఎం పట్టణ కార్యదర్శి లిక్కి బాలరాజు మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో భాగంగా గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించిందని ప్రజల వద్ద ప్రజాపాలన దరఖాస్తులు సేకరించి 200 యూనిట్ల లోపు కరెంటు వాడే వారికి ఉచిత కరెంటు ఇస్తామని హామీ ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. ప్రజా పాలన దరఖాస్తులలో భాగంగా ప్రజలు ఈ అవకాశం కోసం దరఖాస్తు చేశారని ప్రభుత్వం ఇటీవల ఇంటింటి సర్వే కూడా చేసి ప్రజల వద్ద కరెంటు మీటర్ నంబరు వారికి గతంలో వచ్చిన కరెంటు వివరాలు కూడా అడిగి తెలుసుకున్నారన్నారు. ప్రస్తుతం దరఖాస్తు చేసుకున్న ప్రజలలో కేవలం 10 శాతం లోపు ప్రజలకు మాత్రమే వర్తించేలాగా ప్రభుత్వ నిబంధనలు ఉన్నాయని ఆయన ఆరోపించారు. 200 యూనిట్ల లోపు కరెంటు వాడుకునే వారు కూడా తమకు ఎందుకు అవకాశం రాలేదని ఇంటికి వచ్చిన అధికారులు అడిగితే ఎండిఓ ఆఫీస్ కి వెళ్లి తెలుసుకోమని చెబుతున్నారని దీనివలన ఈ పథకంలో గందరగోళం నెలకొందని ఆయన అన్నారు. ఇప్పటికే ప్రజా పాలన దరఖాస్తు చేసుకున్న వారు కూడా ఎండిఓ ఆఫీస్ కి ఎందుకు వెళ్లాలని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించి ప్రజా పాలన దరఖాస్తులో గృహజ్యోతికి దరఖాస్తు పెట్టుకున్న అర్హులైన ప్రతి పేదవానికి 200 యూనిట్లు ఉచిత కరెంటు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

# మహిళల హక్కులను హరిసున్న బిజెపి పాలకులు

**- ప్రగతి శీల మహిళ సంఘం జిల్లా కార్యదర్శి సుగుణ.**



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్న్యూస్) – ఈ నెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భముగా మండలంలోని కొల్లాపురంలో చీమల సమ్మక్క అధ్యక్షతన మంగళవారం జరిగిన కార్యక్రమములో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లాకార్యదర్శి మొకాళ్ళ సుగుణ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భముగా ఆమె మాట్లాడుతూ 114 సంవత్సరాల క్రితం ప్రపంచ వ్యాప్తంగా మార్చి 8న అంతర్జాతీయ మహిళా పోరాట దినోత్సవాన్ని జరుపు కుంటున్నామని, ప్రపంచ మహిళల పోరాట దీక్షతో రాజ్యాంగం కల్పించిన హక్కుల రక్షణకు బిజెపి ప్రభుత్వం మహిళలపై చేస్తున్న దాడులకు వ్యతిరేకంగా పోరాడాలని జాతీయ కమిటీ ఇచ్చిన ప్రకారం ఉద్యమించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. బిజెపి అధికారంలోకి వచ్చాక స్త్రీలపై విచ్చలవిడిగా దాడులు జరుగుతున్నాయన్నారు. ఈ దాడులకు మోడీ ప్రభుత్వం అండగా నిలుస్తున్నాయని విమర్శించారు. రాజ్యాంగం కలిపించిన హక్కులను సహితం హరించివేస్తున్నారన్నారు. రాజ్యాంగం కలిపించిన హక్కులను రక్షించుకునేందుకు పోరాడాదాం అన్నారు. మణిపూర్ రాష్ట్రంలో అనాగరిక దాడుల నుండి బిలకీస్ బాను, రేజర్లపై లైంఫికదాడులు, కాతువలో ముస్లిం మైనర్ బాలికను గర్భగుడిలో అత్యాచారం చేసి చంపిన ఘటనలు ఉత్తరప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాలలో మహిళలపై జరుగుతున్న దాడులు పెరిగిపోయాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. దీని వెనుక ఆర్ఎస్ఎస్, భజరంగ్దళాలు, సంఘీపరివార్ శక్తులు హిందుత్వ మతోన్మాద శక్తుల ఎజండాలే కారణమన్నారు. సంఘ విద్రోహ శక్తులపై మహిళలు అపరకాలికలు కావాలాన్నారు. ఈ కార్యక్రమములో కళ్యాణి, చీమల సుమా, కుంజ లక్ష్మి, కల్తి సుజాత, చీమల కలమ్మ, సక్కమ్మ, స్వర్ణ, భద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# గుడిసె వాసుల దాహార్తి తీర్చాలి



**– ఎండీఓ ఆఫీసు ముందు సీపీఎం ధర్నా.**

ఇల్లందుటౌన్, సూర్య (మేజర్న్యూస్) – గుడిసెవాసులకు మంచినీరు, రోడ్లు, ఇంటినెంబర్లు, కేటాయించాలని స్థానిక మండకార్యాలయం ముందు మంగళవారం సిపియం ఆధ్వర్యంలో సిపియం మండల కార్యదర్శి అబ్దుల్నబి నాయకత్వంలో గుడిసెవాసులు ధర్నా చేశారు. అనంతరం మండల అధికారి ధనసింగ్కు ఎంపిపి చీమల నాగరత్నమ్మకు సమస్యలతో కూడిన వినతిపత్రం అందచేశారు. అనంతరం పోరాట కమిటీ నాయకులు దారావత్ రాందాస్ అధ్యక్షతన జరిగిన సభలో సిపియం మండల కార్యదర్శి అబ్దుల్నబి మాట్లాడుతూ ఇల్లందు మండలం సిఎస్పీ బస్తీ గ్రామపంచాయతీ పరిధిలోగల రాజీవ్ నగర్ శివారు సున్నం రాజయ్య నగర్, దేవులపల్లి యాకయ్య నగర్ లలో 2019 నుండి గుడిసెలు వేసుకొని నివసిస్తున్న గిరిజన, దళిత ఇతర పేదలకు త్రాగు నీరు విద్యుత్ సౌకర్యం లేక అష్టకష్టాలు పడుతున్నారని, నాటి పాలకులు కక్ష పూరితంగా వ్యవహరంచడం వల్ల మరిన్ని బాధలు అనుభవిస్తున్నారన్నారు. నూతనంగా ఏర్పాటైన రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని, ఆరు గ్యారంటీలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని, ఉమ్మడి




ఖమ్మం జిల్లాకు మంత్రులు, మన శాసన సభ్యులు కోరం కనకయ్యలు చొరవ తీసుకుని గుడిసె వాసులకు త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన ఇందిరమ్మ సొంతింటి పథకం గుడిసె వాసులకు వర్తింప జేయాలని, త్రాగు నీరు, ఇంటి నంబర్, విద్యుత్, మౌళిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమం లో మద్దెల వీరాస్వామి, వీరభద్రం, వెంకన్న, రాజు, ఆనంద్, నర్సయ్య, కోటమ్మ, సుజాత, నీలారాణి, సంతోష, కౌసల్య, రజియా బేగం, హబీబున్నిసా, పద్మ, రేష్మ, మంగ, రమాదేవి, రవళి, కమల, అబ్జల్ బీ, తదితరులు పాల్గొన్నారు.

## ఆన్లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి.ఎస్సై జుబేదా బేగం



సుజాతనగర్ సూర్య(మేజర్ న్యూస్) – మండలంలోని వేపలగడ్డ గ్రామంలో ఆన్లైన్ మోసాల పట్ల ఎస్సై జుబేదా బేగం ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సోషల్ మీడియాపై అందరూ ఆధారపడుతున్నామని,సైబర్ నేరస్తులు ఫోన్లో లింకులు పంపించి వాటి ద్వారా డబ్బులు ఆశ చూపి మోసం చేస్తున్నారని,తక్కువ ధరకే ఆన్లైన్లో వస్తువులు ఎగచూపి మోసానికి పాల్పడుతున్నారని,అలా జరిగినప్పుడు వెంటనే 1903 సైబర్ క్రైమ్ కి కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.1903 సైబర్ క్రైమ్ కాల్ అని తెలిసిన దానిని ఉపయోగించుకోవడంలేదని, మీ తోటి వాళ్లకు కుటుంబ సభ్యులకు కూడా ఈ నెంబర్ పై అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,మండల ప్రజలు పాల్గొన్నారు.

## సింగరేణి బచావో కేసులో ఉద్యమ నాయకులకు ఊరట... నేడు కేసు కొట్టివేత



ఇల్లందుటౌన్, సూర్య (మేజర్న్యూస్)– సింగరేణి బచావో, సెవ్ ఇల్లందు అను నినాదంతో 2016 వ సంవత్సరంలో 30 రోజుల దీక్షలు, నిరసనలు,ధర్నాలు,ఒక్కరోజు బంద్ కార్యక్రమాలు చేపట్టి సింగరేణి సంస్థను ఇల్లందు మనుగడను కాపాడినటువంటి ఉద్యమనాయకులపై పెట్టిన కేసును మూడు సంవత్సరముల అనంతరము నేడు కోర్టు కొట్టివేయడంతో నాయకులకు ఉపశనం కలిగింది. ఈ సందర్భముగా ఉద్యమనేతలు మాట్లాడుతూ సింగరేణి సంస్థను, ఇల్లందు మనుగడను, ఇల్లందులోని 21 ఇంక్లైన్ బొగ్గుగని బావి ముతపడకుండ మూడు సంవత్సరాలు ఎక్స్టెన్షన్ చేయించిన గణతలో భాగమై, కాపాడినటువంటి తాము కేసులు భరించి ఉద్యమంలో క్రియాశీలకంగా భాగమై కేసులకు, పోలీస్ దెబ్బలకు భయపడకుండా ఉద్యోగాలను పక్కనపెట్టి ముందుకెళ్ళామని తెలిపారు. ఆనాడు సేవ్ ఇల్లందు, సింగరేణి బచావ్ ఉద్యమములో పాల్గొన్న మన నాయకులు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే సారయ్య, మాజీ టిడిపి పార్టీ రాష్ట్ర నాయకులు హరిసింగ్, మాజీ టీడిపి పార్టీ నాయకులు యకయ్య, టిడిపి జిల్లా నాయకులు క్లింట్ రోచ్, సిపిఐ పట్టణ కార్యదర్శి బంధం నాగయ్య ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హరీష్ గౌడ్, మాజీ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు చంటి, మాజీ కాంగ్రెస్ నాయకులు ప్రమోద్ ప్రశాంత్ ,, టిడిపి నాయకులు మాజీ తెలుగు యువజన నాయకులు కొండురి రాజీవ్, ఎస్కే పాషా ,మైపా బాలరాజు, ఎండి కాసిం, మహమూద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పు శ్రీనివాస్ (కీర్తిశేషులు), ధనరాజ్, ఐఎన్టియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ మహమ్మద్, అయ్యప్ప, ఖదీర్ తదితరులు ఉన్నారన్నారు.

## పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ శాఖ అధికారి



టేకులపల్లి, సూర్య (మేజర్న్యూస్) – మండలంలోని కిష్టారం గ్రామంలో పంటల నమోదు ప్రక్రియలో భాగంగా పంటలను జిల్లా వ్యవసాయ అధికారి వేల్పుల బాబురావు మంగళవారం పరిశీలించారు. వరిలో కాండం తొలుచు పురుగు నివారణకు క్లోరిపిరిఫాస్ 2.5మెల్ లేదా కార్తాఫ్ హైడ్రోక్లోరైడ్ గుళికలు 8 కేజీలు ఎకరానికి వేయాలని , వరి చిరు పొట్ట దశలో దశలో యూరియా, 25కేజీలు పోటాష్ 20 కేజీలు వేయడం వలన గింజ గట్టిపడి నాణ్యత బాగుంటుందని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రెహన, ఎంఏఓ అన్నపూర్ణ, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# నీటి శుద్ధి కేంద్రం ప్రారంభం



టేకులపల్లి,సూర్య (మేజర్ న్యూస్)- మండలంలోనీ సులానగర్ గ్రామంలో బాలవికాస స్వచ్ఛంద సంస్థ ద్వారా ఎనీ టైం వాటర్ (ఏ టి డబ్ల్యూ )సర్వీస్ ను మాజీ ఉపసర్పంచ్ ఉండేటి బసవయ్య మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. 2010 లో బాల వికాస సేవా సంస్థ కాజీపేట వారి ద్వారా సులానగర్ గ్రామంలో ఫ్లోరైడ్ రహిత మంచినీటి కోసం నీటి శుద్ధి కేంద్రాన్ని గ్రామస్తులను భాగ్యస్వామ్యం చేస్తూ సభ్యత్వ రుసుం చెల్లించుకొని గ్రామ పెద్దలు గ్రామస్తుల సమక్షంలో ప్రారంభించడం జరిగిందన్నారు. నాటి నుంచి నేటి వరకు మినరల్ వాటర్ ప్లాంట్ ను గ్రామస్తులు సద్వినియోగం చేసుకుంటున్నారని, ప్రస్తుతం అధునాతన టెక్నాలజీతో 24 గంటలు మినరల్ వాటర్ ప్లాంట్ అందుబాటులోకి తీసుకురావడానికి ఎనీ టైం వాటర్ సర్వీసును ప్రారంభించడం జరిగిందని తెలిపారు. 20లీటర్ల మినరల్ వాటర్ కేవలం రూ 5 లకే అందిస్తున్నామని ఈ డబ్బు వాటర్ ప్లాంట్ మెయింటెనెన్స్ కోసమే ఉపయోగిస్తున్నామని, ఎనీ టైం వాటర్ కార్డు కావాల్సినవారు రూ 200 లు ప్లాంట్ వద్ద చెల్లించి కార్డు పొందాలని, కార్డు రీఛార్జ్ కూడా ప్లాంట్ వద్దనే చేయించుకోవాలని రూ 5ల కాయిన్ తో కూడా (ఏ టి డబ్ల్యూ) 20 లీటర్ల మినరల్ వాటర్ ను పొందవచ్చునని తెలిపారు. ఈ సౌకర్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బాలవికాస సేవ సంస్థ ద్వారా ఈ మినరల్ వాటర్ ప్లాంట్ ను సులానగర్ గ్రామంలో ప్రారంభించడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రాసమల్ల నరసయ్య, ఉండేటి ఇర్మియ, అజ్మీర శివ, లక్ పతి, ధారావత్ ద్రవ్ సింగ్, గుండా రవీందర్ రెడ్డి, బల్లెం బిక్షం, సురేపల్లి అశోక్, మాలప్రోలు రవి, గుంటి భాస్కర్, ఉబ్బని శేఖర్, మైఖేల్, బాలాజీ, బచ్చలకూరి కళ్యాణ్, బంటి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీఓపై తప్పుడు ప్రచారం చేస్తే చూస్తూ ఊరుకోం

### - పినపాక సెక్రటరీల సంఘం హెచ్చరిక



పినపాక, సూర్య (మేజర్న్యూస్) - పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావుపై తప్పుడు ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపుకోవాలని చూస్తే చూస్తూ ఊరుకోమని పినపాక సెక్రటరీల సంఘం మండల ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, పినపాక మండల కార్యదర్శిలు హెచ్చరించారు. మంగళవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో పినపాక ఎంపీడీవో కార్యాలయంలో సెక్రటరీలు మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీల సంఘం నాయకులు మాట్లాడుతూ తమపై ఎంపిఓ ఎటువంటి ఒత్తిడిలకు గురి చేయలేదని, కేవలం ఒక అధికారిగా పని మాత్రమే చేయాలని ఆదేశాలు జారీ చేశారన్నారు. వృత్తిపరమైన అంశాలలో తప్పుడు ప్రచారాలు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. ఒకటి రెండు పత్రికలు పని పట్టుకొని అదే విధిగా తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయన్నారు. పత్రికలు నిజాలు రాసి పాత్రికేయ విలువలు కాపాడాలని కోరారు. రికార్డుల్లో అనేక మెలకువలను తమకు నేర్పారన్నారు. తమపై కోపగించుకున్న ఒక ఉపాధ్యాయుడు విద్యార్థుల మాత్రమే తమకు సెక్రటరీలుగా తమకు తెలియని పనులను నేర్పారన్నారు ఎంపీఓపై వచ్చిన తప్పుడు ప్రచారాన్ని ముక్తకంఠంతో ఖండిస్తున్నామని తెలియజేశారు. పత్రికల పేరుతో తమ వద్ద డబ్బులు వసూలు చేశారనటంలో ఎటువంటి నిజం లేదన్నారు. ఆధారాలు లేని వార్తలు రాసి తమను ఇబ్బంది పెట్టవద్దని తెలియజేశారు. ఇలా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సైతం హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో 23 గ్రామ పంచాయతీల సెక్రటరీలు జయపాల్ రెడ్డి, ఉమామహేశ్వరరావు, సాయి, నాగిని, అరుణశ్రీ, సాంబశివరావు, జ్యోతి, ఆదినారాయణ, పద్మ, సావిత్రి, ప్రశాంతి, చంద్రకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఎలైవ్ యూత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్యాడ్స్ పంపిణీ

అశ్వారావుపేట సూర్య, (మేజర్న్యూస్)-ఏ లైవ్ యూత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఐ శ్రీరాముల శ్రీను పాల్గొన ఆయన చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీరాములు మాట్లాడుతూ ఒక మంచి కార్యక్రమానికి నన్ను పిలిచి నన్ను కూడా భాగస్వామిని చేసినందుకు ఆ ఏ లైవ్ యూత్ ఫౌండేషన్ సభ్యులకు నా అభినందనలు, గవర్నమెంట్ స్కూల్లో చదువుతున్నందుకు మీరంతా అదృష్టవంతులు ఎందుకంటే ప్రభుత్వం గవర్నమెంట్ స్కూళ్లకు మంచి సదుపాయాలు కల్పిస్తుందని అన్నారు. ప్రభుత్వ బడిలో చదివి ఒక మంచి స్థాయికి చేరుకోవాలి అనేదానికి నేనే ఒక ఉదాహరణ, ఎందుకంటే మాది అతి సామాన్యమైన రైతు కుటుంబం నుంచి వచ్చి గవర్నమెంట్ స్కూల్లో అప్పటి పరిస్థితులకు కష్టపడి చదివి గవర్నమెంట్ జాబ్ కొట్టినందుకు నాకు గర్వకారణంగా ఉంటుందని అన్నారు. పదో తరగతి పరీక్షలు అనేవి మీ భవిష్యత్తును నిర్ణయిస్తాయని, ఇది మీకు పునాది వంటిది మంచిగా పరీక్షలు రాసి స్కూల్ కి మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. ప్రధానోపాధ్యాయురాలు హరిత మాట్లాడుతూ ఏ లైవ్ యూత్ ఫౌండేషన్ చే రాబోవు పరీక్షలకు ప్యాడ్స్ పంపిణీ చేయడం సంతోషకరం, ప్రతి ఒక్కరూ సమాజసేవ అలవర్చుకోవాలి మన వంతు సహాయంగా సమాజానికి ఎంతో కొంత ఇవ్వాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు చౌక్కా అశోక్ బాబు, ఉపాధ్యక్షులు హరీష్, కార్యదర్శి చిప్పనపల్లి శీను, సభ్యులు బిందు, సందీప్, దయాసాగర్ ,యశ్వంత్, జాన్ హొూసన్న, సంకుల రాము, సోమరాజు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## గాంధీ హాస్పిటల్‌లో చిన్నారిని పరామర్శించిన ఎమ్మెల్యే



అశ్వారావుపేట రూరల్, (మేజర్న్యూస్)-శరీరం కాలి హైదరాబాద్ గాంధీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న మండలానికి చెందిన చిన్నారిని స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మంగళవారం పరామర్శించారు. అశ్వారావుపేట మండల పరిధిలోని కుదుములపాడు గ్రామానికి చెందిన పూనెం మీనాక్షి అనే చిన్నారి ప్రమాదవశాత్తు జరిగిన ప్రమాదంలో 70శాతం శరీరం కాలిపోయింది. ఈ క్రమంలో చిన్నారి ఇంటికి వెళ్ళి పరామర్శించిన జారె ఆర్థిక సహాయం చేసి హైదరాబాద్ గాంధీ హాస్పిటల్‌కు వెళ్ళమని సూచించారు. కాగా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న చిన్నారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి ఆరాతీశారు. ఈ క్రమంలో సర్జరీ చేయడానికి పాపకు అత్యవసరంగా బ్లడ్ అవసరం కాగా ఎమ్మెల్యే స్నేహితుడైనా పెంకి విజయ్‌బాబు మూడు ప్యాకెట్‌ల బ్లడ్‌ను అందించారు. ఈ సందర్భంగా పాప తల్లిదండ్రులు ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు, బ్లడ్ ఇచ్చిన విజయ్‌బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పాపకు త్వరలోనే నయం అవుతుందని మీరు కంగారు పడవద్దని, ఇంకా మెరుగైన చికిత్స అందించడానికి ఎప్పుడూ నేను అందుబాటులో ఉంటానని, ఏ సహాయం కావాలన్నా వెంటనే నాకు ఫోన్ చేయాలని కుటుంబ సభ్యులకు తెలిపారు.

## ఉపాధి హామీ కూలీలకు పనిగంటలపై అవగాహన

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)- మండలంలోని ఉపాధి హామీ కూలీలకు పని గంటలపై అవగాహన కల్పించినట్లు ఏపీవో శ్రీనివాస్ మంగళవారం తెలిపారు.టేకులపల్లి మండలం లోని గోలియా తండా గ్రామం సమీపంలో జరుగుతున్న చెక్ డ్యాం పూడికతీత పనిని పరిశీలించామన్నారు. ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న వేతనదారులకు ప్రతిరోజు కూలీ రూ 272/- పొందాలంటే ఎంత మంది ఎంత పని చేయాలి, ఎన్ని గంటలు చేయాలని వారికి అవగాహన కల్పించడం జరిగిందన్నారు.



## బంజారా కాలనీ వాసుల కరెంటు కష్టాలు తీరుతున్నాయి

### - డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) - శ్రీనివాస కాలనీ,బంజారా కాలనీ నివాసుల కరెంటు కష్టాలు త్వరలో తీరనున్నాయని ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లాల డిసిఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని 15 వార్డు శ్రీనివాస కాలనీ - బంజారా కాలనీకి చెందిన 150 మంది గృహ యజమానులకు వ్యక్తిగత విద్యుత్ మీటర్లు మంజూరు అయ్యాయి. విద్యుత్ సిబ్బంది మీటర్లను పెట్టించే ప్రక్రియ మొదలైన సందర్భంగా కొత్వాల పాల్గొని, పూజ చేసి, మీటర్ ను స్విచ్ ఆన్ చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న బంజారా కాలనీ వాసులకు విద్యుత్ ఏర్పాటుతో వారి కలలు నెరవేరయన్నారు. బంజారా కాలనీ లోని అమ్మవారి విగ్రహానికి కొత్వాల పూజలు చేశారు. ఈ సందర్భంగా కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కొత్వాలను మహిళలు, కాలనీ వాసులు శాలువా, బొకే లతో సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో విద్యుత్ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు బిఎన్ చారి, దారా చిరంజీవి, ఉండేటి శాంతివర్ధన్, గండు భరత్, ఆలకుంట శోభన్, మారుతి వెంకటేశ్వర్లు, గంగాదరి పుల్లయ్య, చంద్రకళ, బేబీ, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం నగర వాసుల నీటి సమస్యను తక్షణమే తీర్చాలి సిపిఐ

ఖమ్మం-సూర్యమేజర్ న్యూస్::-

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో మంచి నీటి సమస్య తీవ్రంగా ఉన్నది దానితోపాటు ఎండాకాలం ప్రారంభంలోనే చట్టాలు నీరు లేకపోవడం ఏటిలో చుక్క నీరు లేకపోవడం వల్ల ప్రారంభంలోనే ఈ పరిస్థితి ఉంటే రానున్న కాలంలో అజ్ఞానమైన పరిస్థితి ఉండబోతుందని ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నగర సహాయ కార్యదర్శి యానాలి సాంబశివరెడ్డి త్రీ టౌన్ ఏరియా కార్యదర్శి నూనె శశిధర్ తీవ్రంగా పేర్కొన్నారు ఈరోజు మంచి నీటి సమస్య పరిష్కారం కోసం అధికారులతో మాట్లాడిన తర్వాత సిపిఐ ప్రతినిధి బృందం మున్నేరు చెప్తా వాటర్ ఫిల్టర్ బెల్ట్స్ వద్దకు వెళ్లి పరిశీలించారు నీళ్లు లేని కారణంగా పంపు హౌస్ లోకి మీరు అందటం లేదని పైన నుంచి నీరు వచ్చే పరిస్థితి లేదని అక్కడ ఉన్న బాధ్యులు అన్నారు ఈ సందర్భంగా సలాం మాట్లాడుతూ సిపిఐ పార్టీ గతంలోని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేయడం జరిగిందని ఇప్పటికి నాలుగు రోజుల నుంచి నీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అనేక ప్రాంతాల్లో కేవలం పంపు నీళ్ల పై ఆధారపడి ఉన్నవారు కూడా ఉన్నారని కొన్ని ప్రాంతాల్లో బోర్లు బావులు లేని మినరల్ వాటర్ ?20 ఒక క్యాన్ దొరుకుతుందని వాడటానికి నీళ్లు లేక



కొనుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని సలాం తీవ్రంగా విమర్శించారు సాంబశివరెడ్డి నూనె శశిధర్ మాట్లాడుతూ తక్షణమే మన జిల్లాకు ఉన్న ముగ్గురు మంత్రులు ఉన్నారు వారు వెంటనే చొరవ తీసుకోవాలని మున్నేరుకి నీరు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని లేకపోతే ప్రజలు అధ్వాన పరిస్థితి ఏమి చూడాల్సి వస్తుందని ప్రస్తుతం అన్ని ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జ్వల నరసింహారావు ఎస్.కె రహ్మాన్ ఎండిర మొదలగువారు పాల్గొన్నారు...

## సెల్ టవర్ నిర్మాణాన్ని నిలిపివేయండి: మున్సిపల్ కమిషనర్



వైరా సూర్యమేజర్ న్యూస్::-

వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఏనిమిదో వార్డు లో బోడేపూడి కాలనీ ప్రాంతంలో ఇళ్ల మధ్య నిర్మిస్తున్న సెల్ టవర్ నిర్మాణాన్ని దూరంగా కట్టుకోవాలని మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వేణు అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో సెల్ టవర్ నిర్మాణం ఆపాలని వార్డులోని ప్రజలు మున్సిపల్ కమిషనర్ ను కలిసి సమస్యను వివరించగా. స్పందించిన కమిషనర్ వేణు సంబంధిత సెల్ టవర్ నిర్మాణం కాంట్రాక్టర్ తో మాట్లాడి ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా సెల్ టవర్ నిర్మించవద్దని ,ఆ ప్రాంత ప్రజలు పలుసార్లు ఫిర్యాదు చేయడం జరిగింది ప్రజలు ఇష్టానికి వ్యతిరేకంగా అక్కడ నిర్మాణాలు చేపట్టొద్దని తెలిపారు. దీనితో సంబంధిత కాంట్రాక్టర్ ఆ ప్రాంతంలో నిర్మాణ పనులు ఆపేస్తానని కమిషనర్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజలు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ అధికారులు సమయపాలన పాటించాలి :మున్సిపల్ కమిషనర్ వేణు

వైరాసూర్యమేజర్ న్యూస్::-




వైరా మున్సిపాలిటీ అధికారులు సిబ్బంది ప్రతి ఒక్కరూ సమయ పాలన పాటించి ఆఫీసు కార్యక లాపాల్లో ప్రజల కు అందుబా టులో ఉండాలని వైరా మున్సి పల్ కమిషనర్ సిహెచ్ వేణు అన్నారు. మంగళవారం మున్సిపల్ కమిషనర్ వేణు మాట్లాడుతూ సమయ పాలన పాటించకుండా ఆఫీసుకు ఎవరు వచ్చినా వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగు తుందని, ఉదయం 10 గంటలకు ప్రతి ఒక్కరు మున్సిపల్ కార్యాలయంలో విధుల్లో చేరాలని అలా కాకుండా పనులు ఉన్నాయని లేట్ అయింది అని చెప్పి సమయపాలన పాటించకపోతే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుంద న్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం మున్సిపాలిటీ కార్యాలయంలో జరుగుతుందని ప్రతి ఒక్కరూ తప్పకుండా ఉదయం 10 గంటలకే విధులు హాజరు కావాలని తెలిపా , ప్రతి ఒక్క అధికారి మున్సిపల్ పరిధిలోని ప్రజలకు జవాబుదారీగా ఉండి వారి సమస్యలు వినతులు తీసుకుని పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు.

## రక్తదానం చేసి చిన్నారులను ఆదుకోండి

- తలసేమియా చిన్నారులకు మందుల పంపిణీలో అతిథులు



ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్):

అత్యవసర చికిత్సలకు, ప్రమాదాల సమయంలో రక్తం దొరకడం చాలా కష్టంగా ఉంటుందని, అలాంటిది తలసే మియా చిన్నారులకు ప్రతి 15-20 రోజులకు ఒకసారి రక్తం సేకరించి ఎక్కించడం సాధారణ విషయం కాదని ఏఆర్ ఏసీపీలు ఎన్.నర్సయ్య, సుశీల్ సింగ్‌లు పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సంస్థ కార్యాలయం వద్ద తలసేమియా చిన్నారులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్థ ఆధ్వర్యంలో వందల మంది చిన్నారులకు రక్తం సేకరించి అందించడం గొప్ప విషయమని అన్నారు. వేసవి కాలంలో దాతలు ముందుకొస్తేనే చిన్నారుల జీవిత కాలం పెరుగుతుందని అన్నారు. మాజీ కార్పోరేటర్ చావా నారాయణరావు మాట్లాడుతూ యువతలో సేవా గుణం పెరగాలని అన్నారు. తలసేమియా చిన్నారుల కోసం తాము రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసేందుకు ముందుంటామన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని చిన్నారుల కోసం త్వరలోనే రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తామని అన్నారు. సంకల్ప సేవలకు అందరూ అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డి.నారాయణమూర్తి, సునీత, సంస్థ ఉపాధ్యక్షురాలు పి.పావని, పి.ఉదయ్‌భాస్కర్, పి.రవిచందర్, అనిత తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల గోస!!

-అరిగోస పడుతున్న పంచాయతీ కార్మికుల కుటుంబాలు

-పట్టింపు లేని పాలకులు, - నెలల తరబడి అందని జీతాలు



కామేపల్లి సూర్య మేజర్ న్యూస్.

గ్రామీణ అభివృద్ధి స్వచ్ఛ సర్వేక్షణలో ముందు నిలిచి గ్రామపంచాయతీ కార్మికులు ఏళ్ల తరబడి పని భారంతో సత మతం అవుతున్నారు. పొద్దున్నే లేవడంతో పారిశుద్ధ్య పనులతో గ్రామాలను శు భ్రంగా ఉంచే కార్మికుల గోడును మాత్రం ప్రభుత్వం పట్టించుకోవడం లేదు అరకొరా అందిస్తున్న వేతనాలతో అర్ధాకలితో ఉన్న పరిస్థితిలో పంచాయతీ కార్మికులు హరిగోశ పడుతున్నారు.జిల్లాలో 589 గ్రామపంచాయ తీలలో 2219 మంది మల్టీపర్పస్ కార్మికులుగా పనిచేస్తున్నారు. వీరందరికి 9500 రూపాయలు చెల్లిస్తున్నారు. రోజురోజుకు పెరుగు తున్న ధరలకు ఏ విధంగా సరిపోతాయి అని కార్మికులు ప్రశ్నిస్తు_న్నారు. పిల్లల చదు వులకు ఇతర ఖర్చులకు అప్పులు చేయాల్సిన పరిస్థితి ఉన్నదని. కార్మిక ులు వాపోతున్నారు. వానాకాలంలో సీజనల్ వ్యాధులు ఎక్కువగా ప్రబలుతాయి నిత్యం చెత్త చెదారం తొలగించడం మురికి కాలువాలు శుభ్రం చేయడం తాగునీటి ని లో పంచాయతీ కార్మికులు కీలకం. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పంచాయతీ బడ్జెట్ తో సంబంధం లేకుండా కార్మికులకు ప్రత్యేకంగా నెల నెల జీతాలు అందించేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్మికులు వేడుకుంటున్నారు.

## సీనియర్ సెక్యూరిటీ అధికారికి సన్మానం

సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్



కొత్తగూడెం ఏరియా సీని యర్ సెక్యూరిటీ అధికా రిగా విధులు నిర్వహించి మణుగూరు మైన్ మేనేజర్ గా పదోన్నతి పొంది మంగళవారం బదిలీపై వెళ్తున్న రమణారెడ్డిని సత్తుపల్లి జే.వి.ఆర్ ఓ.సి సెక్యూరిటీ సీనియర్ ఇన్‌స్పెక్టర్ ఆజాముద్దీన్ శాలువాతో సన్మానించి జ్ఞాపిక అందజేశారు. అదేవిధంగా రమణారెడ్డి స్థానంలో సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ గా బాధ్యతలు చేపట్టిన శంకర్ కు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జమేధర్ శ్రీనివాసరావు, మల్లేష్, రామదాస్, సీనియర్ సెక్యూరిటీ రవీందర్ రెడ్డి, జోసెఫ్, కనకయ్య, కుమార్, సురా సురేష్, పెరుగు రాంబాబు, ప్రైవేట్ సెక్యూరిటీ సూపర్వైజర్స్ కొక్కిర గడ్డ నగేష్, పాలకుర్తి సుందర్ రావు, గుర్రం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో కాంగ్రెస్ కార్యకర్త మృతి



కామేపల్లి సూర్య మేజర్ న్యూస్.

టేకుల తండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ తాజా మాజీ వార్డ్ మెంబర్ సపవట్ జ్యోతి భర్త లకావత్ రాధాకృష్ణమూర్తి ప్రభుత్వ ఉద్యోగి (ఖమ్మం రిజిస్టర్ ఆఫీస్ స్టాంప్ వెండర్) అనారోగ్యం వలన చనిపోగా వారి మృతదేహాన్ని సందర్శించిన మండల కాంగ్రెస్ కమిటీ ఈ సందర్భంగా వారి మృతదేహంపై పూలమాలవేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, మనోధైర్యం కల్పి ంచి, మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరి చారు, ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, ఉపాధ్యక్షులు రేడబోతు గోపిరెడ్డి ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, రాంరెడ్డి జగన్నాథరెడ్డి, సొసైటీ డైరెక్టర్ గుజ్జుల పూడి రాంబాబు, జిల్లా నాయకులు షేక్ పతి అహ్మద్ మాజీ సర్పంచ్ సపోవట్ శంకర్, లకావత్ సునీత భూక్య మంగీలాల్, భావు సింగ్, అంబడిపూడి సత్యం, రెడీయా, మాన్సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆదరణ సేవా ఫౌండేషన్‌కు నిత్యవసర సరుకులు వితరణ

మధిర :సూర్య (మేజర్ న్యూస్)



స్థానిక సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్డు లో ఉన్న "ఆదరణ సేవ ఫౌండేషన్" వృద్ధుల ఆశ్రమానికి ప్రభుత్వ ఉపాధ్యాయులు చెదె సతీష్ కుమార్ నిత్యవసర సరుకులను ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి హరిణి కి అందజేశారు. ఈ సందర్భంగా ఆశ్రమం నిర్వాహకురాలు నిస్సి హరిణి మాట్లాడుతూ ఆదరణ ఫౌండేషన్ కు నిత్యవసర సరుకులు అందజేసిన చెదె సతీష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు చెదె శ్రీనివాసరావుపాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం...





**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-** ఖమ్మం బోనకల్ ప్రధాన రహదారి ఖమ్మం అర్బన్ మండలంలోని ధ్వంస లాపురం సరిహద్దులో ఉన్న ఎస్సార్ హోమ్స్ దగ్గరలో రోడ్డు పక్కన ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం జరిగింది.గుర్తు తెలియని వ్యక్తులు ఖమ్మం బోనకల్ ప్రధాన రహదారి పక్కన చెత్తకు నిప్పు పెట్టడంతో చెట్లకు అంటుకొని మంటలు ఎగిసిడడంతో విద్యుత్ అధికారులు తక్షణమే స్పందించి ఫైర్ ఇంజన్ వాళ్లకు తెలియజేయడంతో ఫైర్ ఇంజన్ ద్వారా మంటలు అదుపు చేశారు .దీనితో పెద్ద ప్రమాదం తప్పింది. రోడ్డు పక్కన ఉన్న పెద్ద పెద్ద చెట్లు కాలిపోవడంతో పాటు విద్యుత్ స్తంభానికి తగిలే ప్రమాదం ఉండడంతో విద్యుత్ అధికారులు విద్యుత్తును ఆఫ్ చేశారు. దీంతో ప్రమాదం తప్పిపోయింది. ఈ కార్యక్రమంలో జేఈ ఉమామహేశ్వరి , లైన్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, జేఎల్ఎం వీరన్న ,కిషోర్, లైన్మెన్ సాయిలు, ఫైర్ ఇంజన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి ఆశీస్సులు అందరికి అందాలి

## -రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా.మట్టా దయానంద్



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్** మండల పరిదిలోని రేజర్ల గ్రామం లో గల గుట్ట సత్తెమ్మ తల్లి తిరునాళ్ల సోమ,మంగళవారాల్లో ఘనంగా జరిగింది.మంగళవారం చివరి రోజు సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డా.మట్టా దయానంద్ విజయ్ కుమార్ జాతరకు హజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,అమ్మవారి దీవెనలు అందరికి అందాలని కోరుకున్నట్లు తెలిపారు.అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నప్రసాదాన్ని గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుబ్బారెడ్డి, ఇమ్మనేని ప్రసాద్, దొడ్డా శ్రీనివాస్ రావు, మాజీ సర్పంచ్ ప్రభాకర్, దామోదర్ రెడ్డి, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సత్య సాయి గోశాల ప్రారంభం



**వైరాసూర్యమేజర్ న్యూస్:ు-** వైరా శాస్త్రానగర్లో సత్యసాయి వేద పాఠశాల సమీపంలోని నూతనంగా నిర్మాణం చేపట్టిన సత్య సాయి గోశాలను పుట్టపర్తి సత్య సాయి సేవ ట్రస్ట్ చైర్మన్ ఆర్.జె రత్నాకర్ ట్రస్టు సభ్యులు ప్రారంభించారు ఈ సందర్భంగా సత్యసాయి వేద పాఠశాలలో సత్యసాయి మందిరంలో ట్రస్ట్ చైర్మన్ రత్నాకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం గోశాలను ప్రారంభించి గోవులకు పూజలు నిర్వహించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవతల స్వరూపం అని అన్నారు ప్రతి ఒక్కరూ భక్తి భావంతో పూజి ంచాలని కోరారు సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో సేవా కార్య క్రమాలు నిర్వహించటం తమ లక్ష్యమని అన్నారు గోవును పూజిస్తే 30 కోట్ల మంది దేవతలకు పూజించినట్లేనని అన్నారు హైదరాబ ాదుకు చెందిన సత్యసాయి భక్తులు యన్ ఆర్ ఐ. గోకుల వేద మూర్తి కస్తూరి దంపతులు 10 లక్షల విరాళంతో గోశాలను నిర్మాణం చేపట్టడం అభినందనీయమని అన్నారు గోశాల ప్రారంభానికి వచ్చిన చైర్మన్ రత్నాకర్ కు సత్యసాయి భక్తులు ఘన స్వాగతం పలికారు సత్యసాయి నేషనల్ కోఆర్డినేటర్ కోటేశ్వరరావు. వెంకట్రావు సత్యసాయి సభ్యులు వేదమూర్తి ఎన్నారై బులుసు సాంబమూర్తి వంగవీటి భాస్కరరావు కుతుంబాకు సుభాష్ సత్యసాయి సేవా సమితి సభ్యులు డాక్టర్ కాపా మురళీకృష్ణ జిల్లా అధ్యక్షులు సుధాకర్ రావు సభ్యులు అచ్యుత్ శేష సత్య కుమార్ ఉపేందర్ రావు చింతనపు వెంకటయ్య చింతోజు నాగేశ్వరరావు ఏపూరి రాజారావు మిట్టపల్లి రమణ నాళ్ల నాగేశ్వర రావు మాదినేని నాగ రాణి కన్యదారి హనుమాయమ్మ చింతోజు సీత పలువురు సత్యసాయి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ వైరా జనరల్ బాడీ సమావేశం నందు

## -మానసిక వికలాంగునికి 25000/- ఆర్థిక సహాయం







**వైరాసూర్యమేజర్ న్యూస్:ు** లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశము నిర్వహించగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా గవర్నర్ సిహెచ్.వి .శివప్రసాద్ పాల్గొని గత ఎనిమిది నెలలుగా 317 సేవా కార్యక్రమాలు చేయడం ఆనందదాయకమని క్లబ్ చేస్తున్న సేవలను కొనియాడినారు. జిల్లాలో ఉన్న క్లబ్బులలో రూరల్ క్లబ్ గా జిల్లా స్థాయిలో మల్టిపుల్లో అంతర్జాతీయ స్థాయిలో ఒక ప్రత్యేకమైన గుర్తింపును లయన్స్ క్లబ్ వైరా తెచ్చుకున్నదని ఆయన తెలిపారు. సందర్భాన్ని పురస్కరించుకొని లిబస్వాపురానికి చెందిన నిరుపేద మహిళ కురువెళ్ళ మీనా కు భర్త హరికృష్ణ వికలాంగుడు కుమారుడు సాయి ఫణీంద్ర ఆకస్మికంగా వచ్చిన మానసిక వికలాంగత్వంతో ఖమ్మంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతు పొలము ఇల్లు అమ్ముకొని ఉండటానికి ఇల్లు కూడా లేనటువంటి పరిస్థితుల్లో రేకులతో షెడ్డు ఏర్పాటు చేసుకొని గోడ ఏర్పాటు చేసుకునే స్తోమత లేక చుట్టూత పచ్చని గుడ్డలు కట్టుకొని లయన్స్ క్లబ్ వైరా వారిని సంప్రదించగా క్లబ్బు సభ్యుల యొక్క సహకారంతో అప్పటికప్పుడు 25 వేల రూపాయలు సమీకరించి జిల్లా గవర్నర్ చేతుల మీదుగా అందజేసినారు. వీడీజీ- టూ నంబూరు మధు మాట్లాడుతూ భవిష్యత్తులో పర్మినెంట్ ప్రాజెక్టు చేసే విధంగా అందరం కృషి చేయాలని క్లబ్ యొక్క ఉన్నతికి ప్రతి ఒక్కరు సహకరిస్తున్నారని ఆయన తెలియజేసినారు ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా పనిచేసిన వారంతా క్లబ్ ను ఉన్నత స్థానంలో నిలిపే విధంగా కృషి చేసినారని ఆయన తెలియజేసినారు. కార్యక్రమంలో కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, %+మీ జూ% -ఆర్డినేటర్ యు.శ్యాం బాబు, రీజియన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్, చింత నిప్పు వెంకటయ్య, చింతోజు నాగేశ్వరరావు, నంబూరు విజయ రాణి, సీత, గజ్జల కృష్ణమూర్తి, నూకల శ్రీనివాసరావు, నంబూరు శ్రీనివాసరావు, మాదినేని సునీత, నంబూరు రామారావు , వై. బుచ్చి రామారావు, నాళ్ళ నాగేశ్వరరావు, మరికంటి రాంగోపాల్, మిట్టపల్లి రమణ జి.రామకృష్ణ శీలం పిచ్చిరెడ్డి, మిట్టపల్లి నాగి,కట్ల సురేష్, పితాని సత్యనారాయణ, తాడికొండ రాము, పులి కృష్ణార్జునరావ్, కొల్లా రాంబాబు,మిట్టపల్లి సత్యం బాబు, గజ్జల మణి, గద్దె నీరజ, కన్యదారి హనుమాయమ్మ ,కాటేపల్లి రామకృష్ణ, దావులూరి నాగేశ్వరరావు ,వనమా చిన్ని, ఐలూరి మోహన్ రెడ్డి, బండారుపల్లి రవి, బంధుమిత్రులు ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసినారు.

# 2 లక్షల 25 వేల రుద్రాక్షలతో శివలింగ రూపం

## - శివరాత్రికి కపాల మాల దారణ అఘోర పూజ

## - ఆధ్యాత్మిక గురువు బోధన విజయ్ కుమార్, - మహాశివరాత్రికి ముస్తాబౌతున్న నీలాద్రి









**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్..** పెనుబల్లి మండలంలోని నీలాద్రిస్వర ఆలయం మహాశివరాత్రి పర్వదినాన పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవానికి నీలాద్రి సన్నిధి ముస్తాబు అయింది. వేలాదిగా స్వామివారిని దర్శించే భక్తుల సౌకర్యార్థం దేవాదాయ శాఖ ఏర్పాట్లను సిద్ధం చేశారు.నీలాద్రిశ్వర సన్నిధిలో ఈ మహా శివరాత్రి ప్రత్యేకత సంతరంచుకుంది. 14 ఆడుగులు ఎత్తు 2 లక్షల 25 వేలు రుద్రాక్షలతో భారీ మహా శివలింగాన్ని ఏర్పాటు చేసారు. ఈ తిరుపతి కి చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక గురువు ప్రముఖ జ్యోతిష్కులు బోధనపు విజయ్ కుమార్ పర్యవేక్షణలో నీలాద్రిశ్వర ఆలయ ప్రాగణంలో మహా రుద్రాక్ష శివలింగాన్ని నిర్మించారు. మహా శివరాత్రి రోజున రుద్రాక్ష శివలింగానికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించి తొలిత కపాల మాల ధారణ అఘోర పూజ, మహావిష్ణువు లక్ష్మీ నమిత అభిషేకం, అష్ట శ్రీ యంత్రములతో శ్రీ సూక్త పారాయణం, సామూహిక మహా మృత్యుంజయ హెూమం, నక్షత్ర శాంతి మంత్రాలతో రక్షాధారణ, ప్రత్యేక పూజల అనంతరం సాయంత్రం ఐదు గంటల నుండి రుద్రాక్షలు, గుర్రపు నాడ, స్పటిక శ్రీ యంత్రం, ముత్యాలు, పగడాలు, నల్లపూసలు, అఖికరాళ్లు, బాల అరిష్ట యంత్రాలు, రక్ష యంత్రాలు గురువులు బోధనపు విజయ్ కుమార్ చేతుల మీదగా భక్తులకు ఉచితముగా పంపిణీ చేయడం జరుగుతుందని ఈ మహాశివరాత్రి శ్రీ వెంకటేశ్వర స్వామి జన్మ నక్షత్రం శ్రవణ నక్షత్రం శుక్రవారం ప్రత్యేకత సంతరించుకుందని అనుపరించారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని పూజలు పాల్గొని పరమేశ్వరుడి కృపకు పాత్రులు కాగలరని విజ్ఞప్తి చేశారు.

# లహరి( ఏసీ) బస్‌లను ప్రారంభించిన మంత్రి తుమ్మల





**ఖమ్మం సూర్య బ్యూరో ఫిబ్రవరి** ఖమ్మం నూతన కలెక్టరేట్ నందు మంగళవారం నాలుగు నూతన లహరి ( ఏసీ) బస్సులను వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, మరి యు చేనేత , వస్త్రాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జెండా ఊపి ప్రారంభించారు. మొత్తం 20 బెర్త్ లు మరియు 22 సీట్లతో కూడిన బస్సులో అత్యాధునిక సదుపాయాలతో, సౌకర్యవంతమైన ప్రయాణ అనుభవాన్ని ప్రయాణీకులకు అందించడమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలియజేశారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ రిబ్బన్ ను కట్ చేసి, లహరీ బస్సులను ప్రారంభించారు. సురక్షితమైన, సుఖవంతమైన మరియు సౌకర్యవంతమైన ప్రయాణ అనుభూతిని పొందడానికి ప్రజలు ప్రయాణికులు ఆర్టీసీ సర్వీసులను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఉమ్మడి ఖమ్మం జిల్లా రీజనల్ మేనేజర్ శ్రీ.వెంకన్న విజ్ఞప్తి చేశారు.

లహరి బస్సులలో అందించబడే సదుపాయాలు:

1. సౌకర్యవంతమైన సీటింగ్
2. వెహికల్ ట్రాకింగ్ సిస్టం,
3. ఫైర్ డిడక్షన్ & అలారం సిస్టమ్
4. సిసి కెమెరా ,
5. స్పీకర్ అనౌన్స్మెంట్,
6. వైఫై ఫెసిలిటీ,
7. మొబైల్ ఛార్జింగ్ ఫెసిలిటీ, వాటర్ బాటిల్ హోల్డర్స్ కలవు.

ఈ బస్సులు ఖమ్మం నుండి బెంగళూరు వరకు నడపబడుతున్నవి. బెర్త్ రూ..2690/- మరియు సీట్ రూ.. 1870/-

**చార్జి వివరాలు:**

ఖమ్మం నుండి హైదరాబాదుకు:బెర్త్ రూ. 770/-మరియు సీట్ రూ.560/-గా చార్జ్ చేయబడుతున్నది.ఈ కార్యక్రమం లో డిప్యూటీ రీజనల్ మేనేజర్( మెకానికల్) భవానీ ప్రసాద్ ,ఖమ్మం మరియు మణుగూరు డిపో మేనేజర్లు ,ఆర్టీసీ సిబ్బంది మరియు కలెక్టరేట్ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైద్యులు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించాలి

## -మంత్రి పొంగులేటి







**సూర్య బ్యూరో/ఖమ్మం రూరల్ న్యూస్...**

వైద్యులు అందుబాటులో ఉండి, రోగులకు మెరుగైన సేవలు అందించాలని రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి, ఖమ్మం రూరల్ మండలంలోని తెల్దారుపల్లి లో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర నూతన భవనానికి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం విద్య, వైద్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టిందన్నారు. పేదవారికి మంచి వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ సంకల్పమన్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. పేదవానికి భరోసా ఇవ్వాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని, ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజలకు నమ్మకం కలిగించాలని అన్నారు. అర్ధరాత్రి ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు ఉంటారని, వైద్యం అందుతుందనే భరోసా ప్రజలకు ఇవ్వాలని అన్నారు. ప్రజల అభీష్టం మేరకు ఇందిరమ్మ రాజ్యం, ప్రజా ప్రభుత్వం ఏర్పడిందన్నారు. అభయహస్తం క్రింద ఇచ్చిన 6 గ్యారంటీల్లో ఇప్పటికే 4 గ్యారంటీలు ప్రజల గుమ్మంకు చేర్చామన్నారు. ఈ నెల 11న భద్రాచలం శ్రీరాముల వారి సన్నిధిలో 5వ గ్యారంటీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వబోతున్నట్లు ఆయన తెలిపారు. ఇచ్చిన ప్రతి మాటను తూ.చ. తప్పకుండా ప్రజలకు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, ఎస్డీపివో నీలోహన, ఖమ్మం రూరల్ ఎంపిపి బెల్లం ఉమ, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# మాటిచ్చారు.. తీవ్ర సమస్య తీర్చారు

## -మంత్రి పొంగులేటి చొరవతో కైకొండాయిగూడెంలో డ్రెయినేజీ తిప్పలకు పరిష్కారం





**ఖమ్మం, (సూర్య బ్యూరో):** మంత్రి పొంగులేటి మాటిచ్చారంటే ఆ పని పూర్తవ్వాల్సిందే. అందుకు కైకొండాయిగూడెం ఘటన ఓ చిన్న ఉదాహరణ. రాష్ట్రరెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జనవరి 31వ తేదీన కైకొండా యిగూడెం (ఒకటో డివిజన్)లోని గణేష్ టౌన్షిప్ ప్రాంతాన్ని సందర్శించారు. ఆ ప్రాంతంలో కలియ తిరిగి.. స్థానికులతో ముచ్చటించగా.. గణేష్ టౌన్షిప్ ప్రాంతంలో మురుగు సమస్యను విన్నవించారు. దీంతో స్పందించి ఆయన సంబంధిత మున్సిపల్ అధికారులను ఆదేశించడంతో సత్వర చర్యలు చేపట్టారు. పొక్లెయిన్ ద్వారా కొత్తగా సైడ్ కాల్వ తవ్వించారు. పూడుకుపోయిన పాత డ్రేయినేజీలో మురుగు తొలగించే పనులు పూర్తి చేయించారు. దీంతో చాలా కాలంగా పెండింగ్లో ఉన్న ఈ సమస్యకు పరిష్కారం లభించిందని ఆ ప్రాంతవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు గణేష్ టౌన్షిప్ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, విహార అపార్ట్మెంట్ కార్యదర్శి గంగాధర్, స్థానికులు మంత్రి పొంగులేటికి తమ కృతజ్ఞతలు తెలిపారు.

# శిక్షణ పూర్తి చేసుకొని జిల్లా చేరుకున్న "కాకర్ స్పానియల్" జాతికి చెందిన పోలీస్ జాగిలం





**ఖమ్మం (సూర్య బ్యూరో):** నేర దర్యాప్తు సమయంలో పోలీసు జాగిలాల సేవలు ఎంతో కీలకమని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పేర్కొ న్నారు. మొయినాబాద్‌లోని ఇంట ిగ్రేటెడ్ ఇంటెలిజెన్స్ ట్రైనింగ్ అకాడమీలో పేలుడు పదార్థాలను కనుగొన డంలో హాండ్లర్ కానిస్టేబుల్ ఎస్.కే.పాషా ప్రత్యేక శిక్షణలో 8 నెలల పాటు కఠోర శిక్షణ..పూర్తి చేసుకొని జిల్లాకు చేరుకున్న "కొకర్ స్పానియల్" జాతికి చెందిన 10 నెలల పూనమ్ అనే జాగిలాన్ని పోలీస్ కమిషనర్ అభినంఒచారు. ప్రత్యేక శిక్షణ పొందిన పోలీసు జాగిలాలు సంక్లిష్టమైన కేసుల పరిశోధన, ఛేదనలో అత్యంత కీలక పాత్ర వహించేలా విధుల్లో మరింత ప్రతిభ కనబరుస్తాయని తెలిపారు. మొయినాబాద్ శిక్షణ కేంద్రంలో 21 జాగిలాలకు 8 నెలల పాటు 28 మంది హాండ్లర్స్ (శిక్షకులు) ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. 21 జాగిలాలలో ప్రధానంగా లాబ్రడార్, జర్మన్ షెపర్డ్, బెల్జియం మాలినాయిస్, కాకర్ స్పానియల్, గోల్డెన్ రిట్రీవర్ జాతులకు చెందినవి ఉన్నాయని హాండ్లర్స్ వివరించారు.కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ నర్సయ్య, ఆర్ ఐ కామరాజు పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన పోలీస్ అధికారి కె వినోద్



**ఖమ్మం (సూర్య బ్యూరో)**

కె. వినోద్, ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ ఖమ్మం విజిలెన్సు , ఏ .పి.టి.ఎస్ పోలీస్ స్టేషన్ ఛార్జ్ తీసుకొన్నారు. వీరు 2004 సంవత్సరములో ఎస్ ఐ గా ఉద్యోగముకపొంది ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అశ్వారావుపేట, ఏన్కూరు, బూర్గంపాడు, ఖమ్మం 2 టౌన్ లో మరియు సి ఐ గా భద్రాచలం టౌన్, ఖమ్మం స్పెషల్ బ్రాంచ్ నందు పనిచేసినారు. ప్రస్తుతము నిర్మల్ జిల్లా ముధోల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పనిచేసి ఖమ్మం విజిలెన్సు , ఏ.పి.టి.ఎస్ పోలీస్ స్టేషన్ కి డెప్యూటేషన్ పై వచ్చినారు. వీరి పరిధిలో ఖమ్మం మరియు కొత్తగూడెం జిల్లాలు కలవు.

# కబడ్డీ పోటీల విజేతలకు మంత్రి పొంగులేటి అభినందన



**ఖమ్మం, (సూర్య బ్యూరో):**

నల్గొండ జిల్లాలోని నాగార్జునసాగర్ లో ఇటీవల 70వ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు జరిగాయి. ఈ పోటీలలో రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల నుంచి 34 పురుషుల జట్లు పాల్గొన్నాయి. ఈ పోటీలలో ఖమ్మం జిల్లా పురుషుల జట్టు 3వ స్థానం సాధించింది. ఈ నేపథ్యంలో విజయం సాధించిన క్రీడాకారులను, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి క్రిష్టఫర్ బాబును మంత్రి పొంగులేటి ప్రత్యేకంగా అభినందించారు. కాంగ్రెస్ హయాంలో క్రీడాకారులకు మెరుగైన సౌకర్యాలను కల్పిస్తామని హామీ ఇచ్చారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన వెంకట్రావుపేట యూత్



పినపాక, సూర్య (మేజర్ న్యూస్) - అనారోగ్యంతో మృతి చెందిన కొయ్యల కుమారస్వామి కుటుంబానికి రూ 12 వేలు ఆర్థిక సాయం మండలంలోని వెంకటరావుపేట గ్రామానికి చెందిన కొయ్యల కుమారస్వామి మంగళవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందారు. కుమారస్వామి నిరు పేద కుటుంబం కావడంతో, దహన సంస్కారాలు నిర్వహించే స్థోమత లేక పోవటంతో, తక్షణమే స్పందించిన వెంకట్రావ్ పేట గ్రామానికి చెందిన యూత్ సభ్యులు బాధిత కుటుంబానికి రూ12 వేలు సమీకరించి ఆర్థిక సహాయం అందించారు. చింతల బయ్యారం గ్రామస్తులు స్పందించి రూ, 6 వేలు ఆర్థిక సాయం అందించారు. అంతే గాక, దహన సంస్కారాలు నిర్వహించేందుకు కుటుంబానికి సహకరించారు. తోటి గ్రామస్థుడికికి సాయం చేసేందుకు ముందుకు వచ్చి ఔదార్యం చాటుకున్న వెంకట్రావ్ పేట, చింతల బయ్యారం గ్రామస్థులను పలువురు అభినందించారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు పొనగంటి రాంపండు, కొప్పుల లక్ష్మణ్, పొనగంటి రాజారావు, పోతురాజుల ప్రశాంత్, తోట ఏసు, రజనీకాంత్, విష్ణు వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# మైనింగ్ కళాశాలను సందర్శించిన ఎమ్మెల్యే కూనంనేని



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) -పాల్వంచలో ఉన్న కాకతీయ విశ్వవిద్యాలయ అనుబంధ మైనింగ్ కళాశాలను కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మంగళవారం సందర్శించారు. ఈక్రమంలో ప్రిన్సిపాల్ , అధ్యాపకులతో కలిసి కళాశాల సమస్యలపై చర్చించారు. ఉన్నత విద్యాశాఖ అధికారులతో మాట్లాడి త్వరితగతిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ తహసిల్దార్ వినయ్, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాష, కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# టేకులపల్లిలో విద్యుత్ సమస్యలపై పరిష్కార వేదిక

టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- టేకులపల్లిలో విద్యుత్ సమస్యలపై పరిష్కార వేదికను మంగళవారం స్థానిక సబ్ స్టేషన్లో నిర్వహించారు. ఈ సమావేశంలో చైర్పర్సన్ తిరుమలరావు, టెక్నీకల్ సభ్యుడు ఎన్ నరేందర్, ఫైనాన్స్ సభ్యుడు చరణ్ దాస్, ఇండిపెండెంట్ సభ్యుడు రాములు పాల్గొన్నారు. వినియోగదారుల నుంచి తక్కువ వోల్టేజీ సమస్య, గృహ జోతి జీరో బిల్లుకు ఫిర్యాదులు అందని వారివి, ట్రాన్స్ఫార్మర్ బదిలీ, అదనపు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు, క్యాట్-1 నుంచి క్యాట్-2 వరకు మార్పులపై దరఖాస్తులను స్వీకరించారు. వినియోగదారులు ఎలాంటి సమస్యలు ఉన్నాఫిర్యాదు చేయాలనీ తెలిపారు. కార్యక్రమంలో డీఈ నందయ్య, ఏ డి ఈ ప్రభాకర్ రావు, ఏ ఈ లు దేవా, కన్నయ్య, రఘురామయ్య, సబ్ ఇంజనీర్ ప్రసాద్, ఎస్ఏఓ మురళి, లైన్మెన్లు లక్ష్మీనారాయణ, దేవీసింగ్, పవన్, అబ్దుల్ మదుబ్బీర్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# గృహజ్యోతి పథకం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు వరం

## -ఎమ్మెల్యే పాయం



అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్)- మండలపరిధిలోని అశ్వాపురం ఎస్ సి కాలనీ గ్రామంలో గృహ జ్యోతి పథకాన్ని జీరో బిల్లు కొట్టి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అశ్వాపురం ఎంపీపీ ముత్తినేని సుజాత మంగళవారం ప్రారంభిచారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ గృహజ్యోతి పథకం అమలు చేయడం తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమన్నారు. ఈ సందర్బంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.ప్రతి నెల 200 యూనిట్స్ విద్యుత్తు ఉచితంగా ఇవ్వడం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఒక గొప్ప వరమని, రాత్రి కానీ పగలు కానీ ఇన్ఫర్మేషన్ లేకుండా కరెంట్ కట్ చేస్తే ఊరుకునేది లేదు అని ప్రజలు ఏదైనా సమస్య ఉందని కాల్స్ చేస్తే వెంటనే ఆ సమస్యని పరిష్కరించాలని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోఅధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ, నాయకులు,కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి




ములకలపల్లి,సూర్య (మేజర్న్యూస్)- మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ములకలపల్లి ఎంపీడీవో భారతి, దమ్మపేట సిడిపిఓ జ్యోతిలు ఆకాంక్షించారు. ములకలపల్లి గుడ్ షెప్పర్డ్ సిస్టర్స్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని వివిధ శాఖలలో విధులు నిర్వహిస్తున్న మహిళలను శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో,సిడిపిఓలు మాట్లాడుతూ మహిళలు తలచుకుంటే అన్ని రంగాల్లోనూ రాణించగలరని,మహిళలు తమను తాము బలహీనులుగా భావించుకుంటున్నారన్నారు మహిళలు తలుచుకుంటే సాధించలేనిది లేదని అన్నారు. సమాజాన్ని సన్మార్గంలో నడపాలంటే అది కేవలం మహిళలతోనే సాధ్యమవుతుందన్నారు. విలువలతో కూడిన బాల్యాన్ని పిల్లలకు అందించాలన్నారు. గతాన్ని తలుచుకుంటూ అక్కడే ఉండిపోకూడదని భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగాలన్నారు. పిల్లల చదువులకు నిర్లక్ష్యం చేయకుండా వారిని చదువులలో రాణించేలా ప్రోత్సహించాలన్నారు. బాల్యవివాహాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత మహిళలపైనే ఉందని అన్నారు. కార్యక్రమంలో ఏసీడీపీఓ సీత, కానిస్టేబుల్ అశ్విని, డిసిసిబి క్లర్క్ స్వాతి, అంగన్వాడీ సూపెర్వైజర్లు సామ్రాజ్యం, సుందరి, సిస్టర్స్ నిర్మల, దీప్తి, రాజ్యం, సంస్థ సిబ్బంది నాగరాజు,సుజాత, ముత్యం, బాలరాజు, వెంకటలక్ష్మి, సందీప్, సాగర్ తదిరులు పాల్గొన్నారు.




# పాల్వంచ వనిత వాసవి క్లబ్ ప్రమాణ స్వీకారం

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) -మున్సిపాలిటీ ఆఫీసు రోడ్ లో జి ఎస్ కన్వెన్షన్ హాల్ జి ఎస్ కన్వెన్షన్ హాల్ లో చలవాది ప్రకాష్, డాక్టర్ పెండ్యాల రోజాలక్ష్మి, వాసవి క్లబ్ అంతర్జాతీయ నాయకులు తాటికొండ సురేష్, ఆధ్వర్యంలో 2024 సంవత్సరమునకు వనిత వాసవి క్లబ్ ప్రమాణస్వీకారం మహొూత్సవం జరిగింది. ఈ ప్రమాణ స్వీకారం మహొూత్సవ కార్యక్రమాం అంతర్జాతీయ ఉపాధ్యక్షులు గంగిశెట్టి జగదీష్, ఉభయ జిల్లాల గవర్నర్ గుమ్మడివెల్లి శ్రీనివాస్, ఆర్యవైశ్య మహాసభ స్టేట్ ఉపాధ్యక్షులు దోసపాటి వెంకటేశ్వరరావు, వరప్రసాద్, ధారా నరసింహారావు, ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని జరిపించారు. వాసవి క్లబ్ అధ్యక్షుడుగా గూడెపు శ్రీనివాస్ కార్యదర్శి మహంకాళి సాయి కోశాధికారిగా చిదిరాల ఉమాశంకర్, వనిత వాసవి క్లబ్ కార్యవర్గం అధ్యక్షులుగా గుబ్బ దుర్గా సెక్రెటరీ పొన్నూరి శ్రీదేవి ట్రెజరర్ గా అరవపల్లి లక్ష్మి వారిచే ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం చలవాది ప్రకాష్ దంపతులకు క్లబ్ తరఫున సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళ వర్కింగ్ ప్రెసిడెంట్ చలవాది రాజ్యలక్ష్మి,శ్రీలత,రేపాక పద్మజ, వంకధార ఇందిరా, వాసవి క్లబ్ జోన్ చైర్మన్ జూలూరి మల్లేష్ జోన్ సెక్రటరీ జూలూరి మణి, స్టేట్ బీసీ సంఘం సెక్రటరీ మునిలా, అపోలో వాసవి, భార్గవి, కొత్తగుండ్ల కుటుంబరావు రాయపూడి భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు



# మున్నూరు కాపు తప్పుడు కులధృవీకరణ పత్రాలను వెంటనే రద్దు చేయాలి

**- జారీకి సహకరించిన వారిపై చర్యలు తీసుకోవాలి.**

**- తెలంగాణ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్**





పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) - తప్పుడు మున్నూరు కాపు కుల ధ్రువీకరణ పత్రాలను వెంటనే రద్దు పరచి, ఆ యొక్క కుల ధ్రువీకరణ పత్రాలు పొందిన వారిపై, అందుకు సహకరించిన వారందరిపై తగు చర్యలు తీసుకుని క్రిమినల్ కేసులు నమోదు చేయాలని తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కనకేష్ మాట్లాడుతూ పాల్వంచ తహసిల్దారు కార్యాలయం నుండి మున్నూరు కాపు కుల ధ్రువీకరణ పత్రాలు మున్నూరు కాపు కులస్తులకు కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల నుండి వలస వచ్చిన తూర్పు కాపు, ఇతర కులాల వారికి జారీ చేస్తున్నారు. గత సంవత్సరం డిసెంబర్ నెలలో5, ఈ సంవత్సరం జనవరి నెలలో 2, మొత్తం 7 తప్పుడు కుల దృవీకరణ పత్రాలు జారీ చేశారు. వీరిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునకు చెందిన వారైనందున భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి ఆ యొక్క తప్పుడు మున్నూరు కాపు కుల ధ్రువీకరణ పత్రాలను వెంటనే రద్దు పరచి, ఆ యొక్క కుల ధ్రువీకరణ పత్రాలు పొందిన వారిపై, అందుకు సహకరించిన వారందరిపై తగు చర్యలు తీసుకుని క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. 2018 వ సంవత్సరమునకు ముందు పాల్వంచ తాసిల్దార్ కార్యాలయం నుండి మున్నూరు కాపు కులదృవీకరణ పత్రం పొందాలంటే ఆ యొక్క కార్యాలయం వద్ద ఉండే దళారులతో మాట్లాడుకుని ఒక్కొక్క కుల ధ్రువీకరణ పత్రమునకు రూ. 30 వేల నుండి 40 వేల వరకు చెల్లిస్తేనే సర్టిఫికెట్ జారీ చేసేవారు. ఈ పరిస్థితిని మేము చక్కదిద్ది ఆ తరువాత 2023 వరకు ఎటువంటి డబ్బులు ఇవ్వకుండా నిజమైన మున్నూరుకాపు లకు మాత్రమే కులదృవీకరణ పత్రాలు మంజూరు అయ్యేలా చూశామన్నారు.. కానీ గత 4 నెలల నుండి మళ్ళీ పాత పరిస్థితే వచ్చిందని, ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందంటే 2014 వ సంవత్సరమునకు ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ మున్నూరు కాపులకు బిసి.డి నందు సీరియల్ నెంబర్ 20 లో రిజర్వేషన్ ఉండేదన్నారు. 2014 వ సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడె నాటికి బిసి-డి నందు 45 కులాలు ఉండగా అందులో ఉన్నటువంటి 14 కులాలు ఆంధ్ర ప్రాంతానికి చెందిన వాని వారికి తెలంగాణలో రిజర్వేషన్ కల్పించలేమని అప్పటి తెలంగాణ ప్రభుత్వం జీవో.ఎంఎస్ నంబర్. 3.ద్వారా తేది: 14-08-2014 నాడు తొలగించడం జరిగిందన్నారు. తొలగించిన ఆయొక్క 14 కులాలలో తూర్పుకాపు బిసి-డి సీరియల్ నెంబర్ 30 కూడా ఉందని, అప్పటికే తెలంగాణలో ఉన్నటువంటి తూర్పు కాపులకు 2014 తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రిజర్వేషన్ లేకపోవడంతో వారంతా వారి కులం కాకపోయినా ఏదైనా రిజర్వేషన్ కావాలనే ఉద్దేశ్యంతో మున్నూరు కాపు కులదృవీకరణ పత్రాలు పొందడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. గతంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం నుండి పాల్వంచకు సుమారు 500 కుటుంబాలు తూర్పు కాపులు మరియు ఇతర కులాల వారు వలస వచ్చి జీవిస్తున్నారు. వీరికి 2014 తర్వాత తూర్పు కాపు కుల ధ్రువీకరణ పత్రాలు రాకపోవడంతో వీరంతా వారి కులం కాకపోయినా మున్నూరు కాపు కుల ధ్రువీకరణ పత్రాలు పొందటానికి తాసిల్దార్ కార్యాలయం వద్ద ఉండే దళారులకు 30 వేల రూపాయల నుండి 40 వేల రూపాయల వరకు ఇచ్చి తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాలు పొందుతున్నారని ఆరోపించారు. కులం సర్టిఫికెట్‌కు నిజమైన మున్నూరు కాపులు డబ్బులు ఎందుకు ఇవ్వాలని అడిగితే తిరస్కరిస్తున్నారని, తూర్పు కాపులకు, ఇతర కులాల వారికి తెలంగాణ మున్నూరు కాపు పటేల్ సంక్షేమ సంఘం నుండి కుల సంఘం ధ్రువీకరణ పత్రాలు ఇవ్వకపోవడంతో ఆంధ్రప్రదేశ్ నుండి వలస వచ్చినటువంటి కొంతమంది ఈ మధ్యకాలంలో ఒక సంఘంగా ఏర్పడి వారికి సంబంధం లేనటువంటి మున్నూరు కాపు సంఘం అనే సొసైటీని రిజిస్ట్రేషన్ చేసుకొని, ఒక కార్యాలయం ఏర్పాటు చేసుకున్నారన్నారు. మున్నూరు కాపు కుల సంఘం ధ్రువీకరణ పత్రాలు ఒక్కొక్క దానికి రూ.500 రూపాయలు చొప్పున వసూలు చేస్తూ విచ్చలవిడిగా ఇతర కులాల వారికి మున్నూరు కాపు కుల ధ్రువీకరణ పత్రాలు ఇస్తూ వారే దళారులు అవతారమెత్తి తహసిల్దారు కార్యాలయం నుండి మున్నూరు కాపు కుల ధ్రువీకరణ పత్రం ఇప్పిస్తు పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి ఆ యొక్క సంఘం నుండి జారీ చేసినటువంటి 7 తప్పుడు మున్నూరు కాపు కుల ధ్రువీకరణ పత్రాలు రద్దు పరచి ఆ యొక్క కుల ధ్రువీకరణ పత్రాలు తీసుకున్నటువంటి వారిపై, వారికి సహకరించిన అందరిపై తగు చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేసి భవిష్యత్తులో ఇంకొకసారి ఇలాంటి తప్పుడు సర్టిఫికెట్లు జారీ చేయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఆకుల ఆనంద్ పటేల్, మెడిశెట్టి సాంబశివరావు పటేల్, తోట ప్రవీణ్ పటేల్, తోట లోహిత్ సాయి పటేల్, తదితరులు పాల్గొన్నారు.

# జీతాలు ఇచ్చిన సియం రేవంతరెడ్డికి పాలాభిషేకం



ఇల్లందుటౌన్, సూర్య (మేజర్ న్యూస్) - తెలంగాణ నాల్గొవ తరగతి ఉద్యోగులకు ఒకటవ తేదీనే జీతాలు ఇచ్చినందుకు రాష్ట్రసంఘం అధ్యక్షులు గడ్డం జనేశ్వర్ ప్రధాన కార్యదర్శి గంగాధర్రావ్ ఆదేశాలమేరకు మంగళవారం ఇల్లందు తహాశీల్ కార్యాలయం వద్ద సీఎం రేవంతరెడ్డి చిత్రపటానికి ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు యమ్ డి. ముస్తఫాఖాన్,యండి. నయీామ్, వుపాధ్యక్షులు ఎస్. కే. గౌసపాషా, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా లేడీస్ క్లబ్ లో ఆటల పోటిలు



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భముగా స్థానిక వై.సి.ఓ.ఎ క్లబ్ నందు లేడీస్ క్లబ్ వారికి మంగళవారం నాడు ఆటల పోటీలను నిర్వహించారు. ఈ పోటిలలో గెలుపొందిన విజేతలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో బహుమతులు ఇవ్వడం జరుగుతుందని యాజమాన్యం తెలిపింది.ఈ కార్యక్రమంలో సేవాధ్యక్షురాలు నిమ్మి ఆనంద్, లేడీస్ క్లబ్ సెక్రటరీ మనీ మల్లయ్య,సీనియర్ పర్సనల్ అధికారి సాయి స్వరూప్, సేవాసమితి, కమ్యూనికేషన్ కో అర్డినేర్ లు, మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సింగరేణి కార్పొరేట్ ఏరియా 17 వ క్రీడా, సాంస్కృతిక వార్షికోత్సవం



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) - సింగరేణి కార్పోరేట్ ఏరియా ఆధ్వర్యంలో 2023-24 సంవత్సరంలో వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ 17ట వార్షికోత్సవం కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిఎం (పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్‌సి, డబల్యూపిఎస్ అండ్ జిఏ కార్పొరేట్ ప్రెసిడెంట్ కే.బసవయ్య ముఖ్య అతిధిగా హాజరయి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఎం కే.బసవయ్య మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం క్రీడాకారులను ప్రోత్సహించడానికి ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించి, క్రీడాకారుల కోసం సుశిక్షితులైన కోచ్‌లతో కోచింగ్ క్యాంప్‌లను నిర్వహిస్తూ క్రీడలను ఎంతగానో ప్రోత్సహిస్తుందని, ఇందులో మంచి క్రీడా ప్రతిభతో స్నేహభావంతో క్రీడలలో రాణించాలని క్రీడలు అనేవి శారీరక దృడత్వానికి, ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఉద్యోగులు తమ తమ పనులను నిర్వహిస్తూనే క్రీడలలో ఆసక్తి చూపడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. ఈ క్రీడలలో సీనియర్ క్రీడాకారులతో పాటు యువ ఉద్యోగులు ఎక్కువగా పాల్గొనేలా ప్రోత్సహించి కోల్ ఇండియా స్థాయి పోటీలలో సంస్థ మరిన్ని పతకాలు సాధించేందుకు కృషి చేయాలని తెలిపారు. తదుపరి వివిధ క్రీడల్లో గెలుపొందిన ఉద్యోగులకు అభినందనలు తెలిపి, బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏజిఎం (పర్సనల్) కే.శ్రీనివాసరావు, గుర్తింపు సంఘం (ఏఐటియుసి) బ్రాంచ్ సెక్రటరీ ఏస్.వి.రమణమూర్తి, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్టియుసి) జనరల్ సెక్రటరీ సి.త్యాగరాజన్, సిఎంఒఏఐ కార్పొరేట్ ప్రెసిడెంట్ ఎం.విజయభాస్కర్ రెడ్డి, సీనియర్ పిఓ %ఒ% కార్పొరేట్ ఏరియా అనరరీ సెక్రటరీ టి.శ్రీనివాసరావు, స్పోర్ట్స్ సూపర్వైజర్ ఎంసి.పోస్నెట్, కార్పొరేట్ ఏరియా స్పోర్ట్స్ కొఆర్డినేటర్ ఏవి.రమేశ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# సింగరేణి ఏరియా నూతన సెక్యూరిటి ఆఫీసర్‌గా జె.శంకర్

**- బదిలీపై వెళ్లిన రమణారెడ్డికి ఘన సన్మానం**

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) - సింగరేణి కొత్తగూడెం ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్‌గా పనిచేసిన రమణారెడ్డి బదిలీపై అవ్వగా నూతనంగా జె.శంకర్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మంగళవారం డిపార్ట్మెంట్ గాడ్స బదిలీపై వెళ్లిన రమణారెడ్డిని, నూతన సెక్యూరిటీ అధికార జె.శంకర్‌లను సీనియర్ అసిస్టెంట్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఏరియా సెక్యూరిటీ గార్డ్స జూనియర్ ఇన్స్ట్రక్టర్ రాజయ్య, షిఫ్ట్ జమేధర్ నారాయణమూర్తి, చంద్రశేఖర్, హానోకు రాజు, రమేష్ బాబు, త్రీ పార్టీ, సురేష్, జనార్ధన్, సీతారాం, చంద్రమోహన్, మల్లికార్జున్ రావు, శ్రీనివాస్, సుధాకర్ రావు, సిహెచ్.శ్రీనివాస్, సంపత్ కుమార్, క్రాంతి, ప్రవేట్ సెక్యూరిటీ గార్డ్స సూపర్వైజర్ శ్రీనివాస్, నూకరాజు, దినేష్, యాదవ్, ఈశ్వర్, సుధాకర్, మురళి, తదితరులు పాల్గొన్నారు.



# సివిక్ కాంట్రాక్ట్ కార్మికులకు యూనిఫాం పంపిణీ చేసిన ఏఐటీయూసీ నాయకులు

**-వేతనాల సమస్యను తక్షణమే పరిష్కరించాలి.**

**రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య.**



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- సింగరేణి కొత్తగూడెం కార్పొరేట్ బర్మా క్యాంపు సివిక్ కాంట్రాక్ట్ కార్మికులకు కాంట్రాక్టర్ రాజశేఖర్ రెడ్డి యూనిఫామ్ ను సరఫరా చేయగా వాటిని మంగళవారం సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనిఫామ్ ను అందజేసిన కాంట్రాక్టర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.సింగరేణిలో పనిచేస్తున్న వేలాది మంది కాంట్రాక్ట్ కార్మికులు వేతనాల పెంపుదల సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారని, ఈ సమస్యను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, బోనస్ ను పెంచాలని, హై పవర్ కమిటీ వేతనాలు అమలుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కే విజయ్ కృష్ణ నాయకులు వినోద్ ,వెంకటస్వామి, యేసు, నాగమణి, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యక్ష రాజకీయల్లోకి యువనేత కొర్ర రమేష్ నాయక్

### రియల్ఎస్టేట్ సేవకుడిగా గ్రామాల్లో మండలంలో గుర్తింపులి

### గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు లో ప్రధాన పాత్ర

### యువకులకు ఆదర్శవంతం గా సేవా కార్యక్రమాలు



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్ :** ఖమ్మం జిల్లా కుసుమంచి మండలం రాజుపేట గ్రామానికి చెందిన కొర్ర రమేష్ నాయక్ పేరు ఇప్పుడు మండలం మొత్తం వినిపిస్తున్న పేరు. విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు అలవర్చుకున్న రమేష్ నాయక్ ఇప్పుడు ప్రతక్ష రాజకీయాలలోకి రాబోతున్నట్లు మండల వ్యాప్తంగా చర్చ జరుగుతుంది. తండ్రి అడుగు జాడలలో నడుస్తూ, తన చదువును ఎంబీఏ వరకు చదివారు. అంతేకాకుండా తండ్రి సర్పంచ్ బరిలో ఉంటే ఎన్నికల ప్రచారంలో గ్రామంలో తనదైన ముద్ర వేసుకుని తండ్రి గెలుపులో తన మార్క్ చూపించాడు.

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నే ఆదర్శం....

వచ్చే పరిషత్ ఎన్నికల్లో పార్టీ అవకాశం కల్పిస్తే పెరికసింగారం , రాజుపేట స్తానం నుంచి బరిలో దిగుతానని రిజర్వేషన్ మార్పు జరగకుండా ఉంటే మంత్రి ఆశీర్వదిస్తే ఎంపీటీసీ గా గెలుపొంది ఎంపీపీ అయి మండల ప్రజలకు అన్ని విధాలుగా అండగా నిలబడతానని రమేష్ నాయక్ తన మనసులో మాట వ్యక్తం చేశారు.

# బెల్ట్ షాప్ లను రద్దు చేసి ప్రభుత్వ హామీని నెరవేర్చాలి

*దశల వారీగా మద్యపానాన్ని పూర్తిగా నిషేధించాలి*

*మద్యం వ్యాపారాన్ని అరికట్టాలి*

*సిపిఐ మండల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు.*



**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్:** ఏనుకురు లో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే బెల్ట్ షాప్ లను గ్రామాల్లో లేకుండా చేస్తామన్నారు. ఆ హామీని వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మద్యం మాఫియా సిండికేట్ అయి ఎంఆర్పి ధరల కంటే ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నారు అని అన్నారు. అసలు మద్యం దుకాణాల కంటే ప్రతి గ్రామంలో పదికి పైగా బెల్ట్ షాప్ లను పెట్టించి వారి ద్వారా మద్యం వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు.ఏన్కూర్ లో అసలు వైన్ షాప్ లు 8 గంటలకే బంద్ చేస్తున్నారన్నారు.దీనిపై ఎక్సైజ్ అధికారులు స్పందించడం లేదని ప్రశ్నించారు.ఎక్సేజ్,టాస్క్ ఫోర్స్ అధికారుల అండ దండలతో వ్యాపారులు ఎద్దేచా తమ అక్రమ దందా లను కొనసాగిస్తున్నారు.మద్యం ప్రజల జీవితాలను దుర్భరం చేస్తున్నాయన్నారు కొన్ని కుటుంబాలు రోడ్డున పడటానికి కారణం అయ్యే మద్యాన్ని పూర్తిగా నిసేదించలన్నరు.అధికారులు స్పందించి గ్రామాల్లో జరిగే అక్రమ మద్యం దందా ని అరికట్టాలి.ప్రభుత్వ హామీని నెరవేర్చాలి లేకపోతే బెల్ట్ రద్దు కై ఉద్యమిస్తామన్నారు.అక్రమ మద్యం దుకాణాల పై దాడులు నిర్వహించడానికి కూడా వెనకడబోమన్నరు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు తెప్పల సత్యం, అమరనేని వీరభద్రమ్, సీనియర్ నాయకులు మేడ భూషయ్య,గ్రామ కార్యదర్శి మధినేని వెంకన్న తదితరులు పాల్గొన్నారుద

# శాంతిభద్రతలకు విఘాతం కల్పిస్తే చర్యలు : మధిర సిఐ డి.మధు




**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):** శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే చర్యలు తప్పవని మధిర సిఐ డి .మధు హెచ్చరించారు. పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించారు. స్థానిక పోలీస్ స్టేషన్లో మంగళవారం విలేకరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల ప్రజలు శాంతి భద్రతల దృష్ట్యా స్థానిక పోలీసులకు సహకరించాలన్నారు. అసాంఘిక కార్య కలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. బెట్టింగ్ ,పేకాటలపై నిఘా ఉంటుందన్నారు. అక్రమ ఇసుక మట్టి, తోలకాలపై నిఘా పెడతామన్నారు. అవాంఛనీయ సంఘటనకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కె మధుబాబు, ఏఎస్ఐ బాలస్వామి, హెడ్ కానిస్టేబుల్ ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

# రాంనారాయణను పరామర్శించిన మంత్రి పొంగులేటి

టియుడబ్ల్యూజె (ఐజేయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. రాంనారాయణను రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరామర్శించారు. మంగళవారం రాపర్తి నగర్లోని రాంనారాయణ ఇంటికి వెళ్లి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. రాంనారాయణ ఇటీవల గుండెకు సంబంధించిన శస్త్ర చికిత్స చేయించుకున్న విషయం విధితమే. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని ఆయన అడిగి తెలుసుకున్నారు. పొంగులేటితో పాటు పలువురు జర్నలిస్టులు కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను రాంనారాయణ సమాచార శాఖ మంత్రిగా ఉన్న పొంగులేటి దృష్టికి తీసుకు వచ్చారు. హెల్త్ కార్డులు లేక క్యాన్సర్ వైద్యం అందక జర్నలిస్టులు ప్రాణాలు కోల్పోతున్నారని అన్ని కార్పొరేట్ ఆసుపత్రులలో చెల్లుబాటయ్యేవిధంగా హెల్త్ కార్డులను మంజూరు చేయాలని కోరారు. అలాగే జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్య ప్రధానమైందని ఇండ్ల స్థలాల సమస్యకు పరిష్కారం చూపాలని కోరగా స్పందించిన మంత్రి పొంగులేటి హెల్త్ కార్డులు, ఇండ్ల స్థలాల సమస్యకు త్వరలో పరిష్కారం చూపుతామని స్పష్టమైన హామీ ఇచ్చారు. పొంగులేటి వెంట కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంఎల్ఎసి బాలసాని లక్ష్మి నారాయణ, రాయల నాగేశ్వరావు, మువ్వా విజయబాబు, బొర్ర రాజశేఖర్ ,స్వర్ణకుమారి, టియుడబ్ల్యూజె (ఐజేయు) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావు, మాటేటి వేణుగోపాల్, సామినేని మురారి, ఖదీర్, గోగి రెడ్డి శ్రీనివాస్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అవుల శ్రీనివాస్, కనకం సైదులు, టియుడబ్ల్యూజె



(టిజెఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ,ఐజెయి జిల్లా కోశాధికారి శివానంద, జిల్లా నాయకులు నలజాల వెంకట్రావు, మోహినుద్దీన్, ఎం. పాపారావు, శ్రీనివాస్, వై. మాధవరావు, రమేష్, భూపాల్, మహేందర్, కళ్యాణ్, జనార్ధనాచారి, సాగర్, సత్యనారాయణ, నామ పురుషోత్తం, మేడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### నగర మేయర్ పరమార్శ

ఖమ్మం నగర మేయర్ పునుకోలు నీరజ రామబ్రహ్మం తో పాటు సిపిఎం జిల్లా ఇన్చార్జి కార్యదర్శి ఎర్ర శ్రీకాంత్, వై విక్రమ్, రమేష్, భద్రాది కొత్తగూడెం జిల్లా టి యు డబ్ల్యూ జే ఐజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమణారెడ్డి, జిల్లా కార్యదర్శి ఎం ఆనంద్, రాష్ట్ర నాయకులు సత్యనారాయణ పిల్లి రాజు తో పాటు కరీంనగర్ జిల్లా చెందిన ఐజేయు నాయకులు కూడా రాంనారాయణ ను పరామర్శించారు

# బీజేపీ మోదీ నీ గద్దె దించుతం

### ఈ సారి కేంద్రంలో రానున్నది కాంగ్రెసే

### ఖమ్మం ఎంపీ స్థానం మల్లు నందినీకు కేటాయించాలి

### వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పమ్మి అశోక్

**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్:** ఈ దేశంలో మోదీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర మొదలగు భారత్ జోడో న్యాయ యాత్ర అలాంటి అనేగా పోరాటాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తూ యాత్ర కొనసాగుతుందని ఈ సారి కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీతో ఎంపీ స్థానాలు గెలిచి కేంద్రంలో ప్రజారంజక పాలనను ఏర్పాటు చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ లో అధికారంలోకి రావడానికి యూత్ కాంగ్రెస్ ఏవిదంగా పనిచేసిందో రేపు జరగబోయే లోక్ సభ ఎన్నికల్లో కూడా యూత్ అదే విధంగా పనిచేసి అధికారంలో తీసుకొస్తానమ తెలియజేస్తున్నాము మోదీ బీజేపీ కుల మత వర్గ వర్ణ పేరుతో రాజకీయాలు చేస్తున్న బీజేపీ పార్టీ ని గద్దె దించూతం బీజేపీ మోదీ రాముడు పేరు చెప్పకుండా రాజకీయాలు చెయ్యలేడు.. మతతత్వ రాజకీయాలకు తెర తీసి ప్రజలను మబ్బెపెట్టి



దేశాన్ని 100 యేళ్లు వెనక్కి నెట్టి పడేసినారు ఇలాంటి మత తత్వ రాజకీయాలు చేస్తున్న మోదీ బీజేపీ నీ గద్దె దించి ప్రజా అభివృద్ధి చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ నీ అధికారంలోకి తెచ్చుకుందాం రాహుల్ గాంధీ గారి నాయకత్వంలో దేశంలో కాంగ్రెస్ పార్టీనీ అధికారంలోకి తెచ్చుకుందాం ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యంగ్రాతి సాయి రోహిత్, నాయకు పంతాగని నరేష్, తంబళ్ళ సమెలు, రేపల్లెవాడ మాజీ సర్పంచ్ మాలోత్ నరసింహారావు, భాదవత్ వెంకట్, బందేల సాగర్ అజ్జు, తోటకూర వీరబాబు, బత్తుల సాయి, తదితరులు పాల్గొన్నారు

# గిరిజన క్రీడా పాఠశాలలో ఎంపికకు బ్యాటరీ టెస్ట్

### క్రీడా పాఠశాలకు ఎంపికైతే చక్కని భవిష్యత్తు

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ సింగరేణి ( కారేపల్లి మార్చి 5)** :గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పాఠశాలలో 5వ తరగతిలో ప్రవేశానికి విద్యార్థులకు ఎంపికకు బ్యాటరీ టెస్ట్ కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి ఆశ్రమ పాఠశాలలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న ఎంపికలు మంగళవారంతో ముగిశాయి. ఉమ్మడి ఖమ్మంలో జిల్లాలో కిన్నెరసాని బాలుర క్రీడా అశ్రమ పాఠశాల, కాచనపల్లి బాలికల క్రీడా పాఠశాలలో ప్రవేశాలకు ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు 9 క్రీడా అంశాలలో పరీక్షలు నిర్వహించి ఎంపికను చేపట్టుతున్నారు. ఎంపికకు హెచ్ఎం బీ.నామా నాయక్ కన్వీనర్గా వ్యహరిస్తుండగా, అసిస్టెంట్ స్పోర్ట్స్ అఫీసర్ బీ.నెహ్రూ ఆధ్వర్యంలో సెలక్షన్ పక్రియను చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రెండు క్రీడా పాఠశాలలో 40 చొప్పున 80 సీట్లు ఉంటాయని, వాటిలో ఖమ్మం జిల్లా సంబంధించి బాలురు, బాలికలకు 20 చొప్పున 40 సీట్లకు ఎంపికను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంపికను 9 అంశాల్కైన ఎత్తు, బరువు, 30 మీటర్ల పరుగు, స్టాండ్లీ బ్రాడ్ జంప్, 6/10మీటర్ల షటిల్



రన్, మెడిసిన్ బాల్, 800 మీటర్ల పరుగు, వర్టికల్ జంప్, ఫ్లెక్సబిల్టి వాటిని కలిపి బ్యాటరీ టెస్ట్ పెట్టి వాటిలో ప్రతిభ చూపిన వారిని హైదరాబాద్లోని వాటర్ స్పోర్ట్స్ అకాడమికి పంపుతామన్నారు. అక్కడ కొన్ని క్రీడా పోటీలు నిర్వహించి కిన్నెరసాని ఆశ్రమ పాఠశాలలో తుది ఎంపిక జరుగుతుందని తెలిపారు. క్రీడలతో పాటు విద్యనభ్యసించటానికి క్రీడా పాఠశాలలు మంచి అవకాశమన్నారు. ఈ ఎంపికలో 9 ఆశ్రమపాఠశాలలో పీడీ, పీఈటీలు పాల్గొన్నారు.

# బౌద్ధస్థూపం ప్రాశస్త్యం ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలి





**పదేళ్ల పాలనలో గత ప్రభుత్వం సాధించింది ఏమీ లేదు**

**11 నుంచి ఇళ్ల స్థలాలు ఉన్న వారికి రూ.5 లక్షలు అందిస్తాం**

**రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** దక్షిణ భారతదేశంలో కెల్లా అతిపెద్దదైన బౌద్ధక్షేత్రం ప్రాశస్త్యం ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలని రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు. మండలం లోని వివిధ గ్రామాలలో మంగళవారం పర్యటించారు.పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు, ప్రాంభోత్సవాలు చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన సభలలో ఆయన మాట్లాడుతూ....బౌద్ధస్థూపం ను పర్యాటక కేంద్రం గా తీర్చిదిద్దాలని సూచించారు. 8 ఎకరాలో ఉన్న స్థలంలో ఎక్కడ ఏ విధమైన పనులు చేయాలో కార్యచరణ చేయాలన్నారు.స్థూపం ఆవరణలో జంగిల్ క్లియరెన్స్ చేయాలని అన్నారు.స్థూపం మార్గం చూపిస్తూ మంచి డిజైన్ తో బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు.అన్ని దిక్కులతో ప్రదర్శించాలని అన్నారు.గార్డెనింగ్ చేపట్టి దాని నిర్వహణ విషయంపై శరీరం తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. చెరువు అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు. కోటి రూపాయలతో నిర్మిస్తున్న విశ్రాంతిభవనం త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు.స్థూపం అభివృద్ధికి సేకరించిన నాలుగు ఎకరాల భూమి విషయంలో రికార్డులను పరిశీలించాల అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్, జిల్లా ఉపాధి కల్పన అధికారి కొండపల్లి శ్రీరామ్, పురావస్తు శాఖ ఏడి నర్సింగ్ నాయక్,జిల్లా పర్యటక అధికారి సుమన్ చక్రవర్తి, టిపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ,శాఖమూరి రమేష్,నెల్లూరి భద్రయ్య, కొడాలి గోవిందరావు వెన్నుపూసల సీతారాములు, కుక్కల హనుమంతరావు, బచ్చలకూరి నాగరాజు,జెర్రిపోతుల అంజని,వేగినాటి లక్ష్మీ నరసయ్య,మామిడి వెంకన్న,మేకల వెంకటేశ్వర్లు,గరిదేపల్లి రామారావు,కడియాల నరేష్,వివిధ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు తప్పనిసరిగా హెల్మెంట్ ధరించాలి– ఎస్సై వెంకటేష్



**ఎరుపాలెం సూర్య మేజర్ న్యూస్ :–** వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని.. మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వాహనదారులను హెచ్చరించారు. మంగళవారం ఎర్రుపాలెం చెక్ పోస్ట్ వద్ద, వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకటేష్ వాహనదారులను ఉద్దేశించి మాట్లాడారు. సరైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని ఫిట్నెస్ లో ఉన్న వాహనాలు మాత్రమే ఉపయోగించాలని , హెల్మెట్ తో ప్రయాణం చేస్తే సురక్షిత ప్రయాణం ఉంటుందని అన్నారు . ఆయన వెంట కానిస్టేబుల్ ఉపేందర్ సిబ్బంది ఉన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్** సింగరేణి(కారేపల్లి మార్చి 5) : కారేపల్లి మండలం భాగ్యనగర్‌తండాలో చిన్నారి అన్నప్రసన్న వేడుకకు మంగళవారం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ హాజరైనారు. బానోత్ రాందాస్ మనమరాలు బానోత్ దీక్షితకు అన్నప్రసన్న వేడుకను జరిపారు. ఆ వేడుకలో పాల్గన్న ఎమ్మెల్యే, చిన్నారి దీక్షిత ను ఆశీర్వదించి, వారి తల్లిదండ్రులైన సంతోష్%––%మేఘన లకు శుభాకాంక్షలు తెలిపారు. భాగ్యనగర్‌తండా పర్యటించి గ్రామస్తులు సమస్యలను అడిగితెలుసుకున్నారు. గ్రామస్తులు గ్రామంలోని సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించారు. స్పందించిన ఆయన సీసీ రోడ్ల పనులకు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో కారేపల్లి సంత ఆలయ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, సొసైటీ డైరెక్టర్ బానోత్ హీరాలాల్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ నువ్వు అధ్యక్షులు మేదరి వీరప్రతాప్(టోనీ), నాయకులు గుగులోత్ భీముడు, ఎస్‌కె.గౌస్‌పాషా, భూక్యా రాంచందర్, వాంకుడోత్ గాంధీ, బాబు, గణేష్, రాంబాబు, నవీన్, కళ్యాన్ తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులు ఆందోళన చెందనవసరం లేదు

**జిల్లాలో 2.30 లక్షల మందికి ప్రస్తుతానికి లబ్ధిపొందారు**

**15 నాటికి జిల్లాలో జీరో బిల్లుల పంపిణీ పూర్తి చేస్తాం**

**టీఎస్ఎన్పీడీసీఎల్ జిల్లా సూపరిండెంట్ సురేందర్**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** జిల్లాలో విద్యుత్ వినియోగదారులకు జీరో బిల్లులు అందని వారు ఆందోళన చెందనవసరం లేదని టీఎస్ఎన్పీడీసీఎల్ సూపరిండెంట్ ఇంజనీర్(ఎస్.ఈ) ఏ.సురేందర్ అన్నారు. నేలకొండపల్లి మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ కార్యాలయం లో మంగళవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ... తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహజ్యోతి పథకం ను జిల్లాలో శర వేగంగా చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 2.30 లక్షల మంది ని గుర్తించినట్లు తెలిపారు.ఇంకా పెరిగే అవకాశం ఉందని అన్నారు. వివిధ సాంకేతిక కారణాల వలన దరఖాస్తులు తప్పులు దొర్లితే జీరో బిల్లులు రాకపోయిన ఆందోళన చెందనవసరం లేదన్నారు.తప్పులు గుర్తించినట్లు తెలిపారు.ఇంకా పెరిగే అవకాశం ఉందని అన్నారు. వివిధ సాంకేతిక కారణాల వలన దరఖాస్తులు తప్పులు దొరికితే జీరో బిల్లులు రాకపోయినా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. తప్పులు సరిదిద్దేందుకు మండల కేంద్రంలో ప్రజా పాలన డెస్క్ ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు అక్కడికి వెళ్లి వాటిని పరిష్కరించుకోవాలని సూచించారు. వినియోగదారులు కచ్చితంగా 200 యూనిట్లు లోపు మాత్రమే వినియోగించుకోవాలని సూచించారు.201 యూనిట్లు వస్తే మాత్రం తప్పనిసరిగా బిల్లు చెల్లించాల్సిందేనని పేర్కొన్నారు. స్పాట్ బిల్లింగ్ కార్యక్రమం ను జిల్లాలో ఈనెల 15 నాటికి పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అనంతరం విద్యుత్ దినోత్సవ సందర్భంగా సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సంస్థ డి ఈ ఈ చింతమళ్ల నాగేశ్వరరావు,ఏడి.బి. వెంకటేశ్వర్లు, నేలకొండపల్లి ఏఈ.కె.రామారావు తదితరులు పాల్గొన్నారు.

# గోల్డ్ నెంబర్-1 సినిమా పోస్టర్ ను ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** శ్రీలక్ష్మి సమ్మక్క క్రియేషన్స్ వారి ఆధ్వర్యంలో నిర్మించనున్న గోల్డ్ నెంబర్–1 సినిమా కు సంబంధించిన పోస్టర్ ను మండల కేంద్రంలో మంగళవారం రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ...సినిమా లో స్థానిక కళాకారులు ఉండటం చాలా సంతోషంగా ఉందని అన్నారు.సినిమా విజయవంతం కావాలని ఆకాంక్షించారు.ప్రజలకు మంచి సందేశం అందించే చిత్రాలను తీయాలని సూచించారు.సినిమా డైరెక్టర్,నిర్మాత బోడపాటి కృష్ణ ను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కళాకారులు చిలకబత్తిని వీరబాబు,వడ్డె జగన్, మేకల వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ నాయకులు నెల్లూరి భద్రయ్య,బచ్చలకూరి నాగరాజు,కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి సేవలు అభినందనీయం

**దాహార్తిని తీర్చిన మంత్రి పొంగులేటి**



**కూసుమంచి సూర్య మేజర్ :** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మండల పరిధిలోని నాయకన్ గూడెం గ్రామంలో బీసీ కాలనీలో త్రాగునీటి కోసం పూర్తిస్థాయిలో సమస్య ఉండటం వలన, విషయం తెలుసుకున్న మంత్రి పొంగులేటి , వెనువెంటనే అధికార యంత్రాంగం తో మాట్లాడి రెండు బోరు మోటర్లకు పైప్ లైన్ వేయించి, తన మానవత్వం చాటుకున్నారు. అందులో భాగంగా గ్రామ దాహార్తి ని తీర్చారు.గ్రామ ప్రజలు మంత్రి పొంగులేటికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన వైస్ ఎంపీపీ కంచర్ల పద్మ, మాజీ ఎంపీటీసీ సభ్యులు లింగారెడ్డి, మాజీ ఎంపీటీసీ సింహం దామోదర్, మాజీ గ్రామ సర్పంచ్ కంచర్ల వీరారెడ్డి, శ్రీనివాసరెడ్డి, మారోజు భీష్మ చారి, ఉపేందర్ భీష్మాచారి బయ్యా వినయ్ కుమార్, అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు విప్లవ శక్తులు వ్యక్తులను అఖిలభారత యునైటెడ్ పార్టీగా ఏకం చేయండి

## సిపిఐ ఎంఎల్ మాస్లైన్ కేంద్రనాయకులు సంజయ్ సింగ్వి పిలుపు

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)** కమ్యూనిస్టు విప్లవ శక్తులు, వ్యక్తులను అఖిలభారతడి పార్టీగా ఏకం చేయడని, నేటి పరిస్థితి మాస్ ఆర్గనైజేషన్ స్థాయిలో ముఖ్యంగా యూనియన్ ఐక్యతను కోరుతుందని , సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర నాయకులు సంజయ్ సింగ్వి పిలుపునిచ్చారు. అమెరికా సామ్రాజ్య వా దం నాటో కూటమి ద్వారా వర్షా చైనా పైన దూకుడుగా వ్యవహరిస్తుందని, పాలస్తీనాపై ఇజ్రాయిల్చేస్తున్న దుర్మార్గాలను అమెరికా సమర్థిస్తుందని ప్రపంచ దేశాలు ఈదుర్మార్గపుమారణకాండలను వ్యతిరేకిస్తూ పోరాడాలనిసంజయ్ సింగ్వి పిలుపునిచ్చారు.ప్రపంచ ప్రజలు నేడు చాలా ప్రమాదకరమైనకాలములో జీవిస్తున్నారని, తాజాగా పాలస్తీనా, ఉక్రెయిన్ ప్రజల పైన జరిగిన దారుణ మారణకాండ కనిపిస్తున్నదని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర ఆర్గనైజింగ్ కమిటీ నాయకులు సంజయ్ సింఘ్వి ఆవేదన వ్యక్తం చేశారు. మార్చి 5వ తేదీన మంగళవారం ఖమ్మంలో( భక్త రామదాసు కళాక్షేత్రంలో) కామ్రేడ్ డి వీ కృష్ణ, సంతోష్ రానా నగర్లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర మహాసభలుజరిగాయి.ఈ సందర్భంగా సంజయ్ సింగ్వి పార్టీ కార్యక్రమాన్ని ప్రతినిధు లకు వివరించారు. పాలస్తినా ప్రజల వీరోచి త పోరాటాలను ప్రస్తా వించకుండా ఉండలేమనిఆయన అన్నారు. ప్రపంచవ్యాప్తంగా రాజ్యాధికారంలో మరియు సమాజంలో తీవ్ర మితవాదం పెరుగుతుందనీ, కోడి మరియు ఫాసిస్టు పోకడలు గల ఇతర ప్రభుత్వాలతో పాటు విక్టర్ ఓర్బన్ హంగేరీలో, జర్మనిలో ని అల్ట్రా రైట్ పాలిస్తున్నారన్నారు. ఒకప్పుడు సగానికి పైగా ప్రపంచాన్ని పాలించిన కమ్యూనిస్టు మరియు సోషలిస్ట్ పార్టీలు ప్రపంచ వ్యాప్తంగా నేడు అల్పమైనవిగా అయ్యాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో భారతదేశంలో కూడా ఫాసిజం ప్రత్యేకంగాఆర్ఎస్ఎస్, బిజెపి చారిత్రకంగా సామాజిక ఆర్థిక స్థితిలో అభివృద్ధి చెందుతుందని, ఈ పది సంవత్సరాల కాలంలో మోడీ పాలన విధానం పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, రాజ్యాంగ సంస్థల ప్రాముఖ్యతను తగ్గిస్తూ, క్రోనీ క్యాపిటల్ లిస్టు అలానే ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాన్ని ఎవరైతే వ్యతిరేకిస్తున్నారో పార్టీలు సంస్థలు జర్నలిస్టులు వ్యక్తులు అందర్నీ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆయన అన్నారు. ఫాసి స్ట ఆర్ఎస్ఎస్ నిర్ధిష్ట లక్ష్యం హిందూ రాష్ట్రాన్ని నిర్మించాలని మనస్మృతి రాజ్యాంగంగా గోల్వాల్కర్ బోధనలు మార్గదర్శకంగా నాథూ రం గాడ్సే ను జాతీయ హీరోగా కల్తీ లేని పాసిజాన్ని తీసుకురావటమే మోడీ ప్రధాన లక్ష్యమని విమర్శించారు.ప్రజల ప్రధాన కర్తవ్యం ఆర్ఎస్ఎస్ ఫాసిజాన్ని సిద్ధాంత, రాజకీయ నిర్మాణపరంగా ఓడిం చాలని ఆల్ ఇండియా కమ్యూనిస్టు పార్టీ (అఖిలభారత కమిటీ పార్టీ )




అత్యవసరమైనదని ఆయన పిలుపునిచ్చారు. మూడు విప్లవ పాట కమ్యూనిస్టు సంస్థల విలీనం అనేది మొదటి అడుగని ఈ ఐక్యత కార్యక్రమాలు సుదీర్ఘంగా కొనసాగాలని( లాంగ్ మార్చ్) ఆయన ఆకాంక్షించారు. పార్టీ నిబంధన అనే అంశంపైసిపిఐ ఎంఎల్ ప్రజాపంథా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మాస్ లైన్ కేంద్ర ఆర్గనైజింగ్ కమిటీ నాయకులు పోటు రంగారావు ప్రసంగిస్తూ, మోడీ ప్రభుత్వం రేసిస్ట్, పాసిస్తూ, జియోనిస్ట్ నేతన్యహు కు మద్దతు ఇవ్వడం మూలంగా పాలస్తిన ప్రధానమంత్రి మరియు ఇతర దేశాల నాయకులలో పెద్ద స్థాయిలో సత్య జరుగుతుందని ఆయన అన్నారు. పాసిస్తూ ఆర్ఎస్ఎస్ బిజెపి పాలన వల్ల భయాందోళనలను హింసను ఎదుర్కొంటున్న ప్రజలు వాటిని అధికమించి ఆ వ్యతిరేకతను బహిరంగంగా వ్యక్తీకరిస్తే వారి ఓటమికి కారణాలు అవుతాయని ఆయన అన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ ప్రభుత్వం ఎక్కడైతే కొనసాగుతుందో అక్కడ రెండింటిని వ్యతిరేకించడం కూడా ముఖ్య కర్తవ్యం అని ఆయన అన్నారు. నయా పాసిస్తూ ఆర్ఎస్ఎస్ బిజెపిలు పార్లమెంటరీ విధానాన్ని సంపూర్ణంగా వినియోగించుకుంటూ రాజ్యాంగ వ్యవస్థలను ప్లానింగ్ కమిషన్ తదితరమైన వాటిని అన్న చెప్పు చేతలలో కొనసాగించటంబహి ర్గతమైనదని ఆయన అన్నారు.దేశంలో అధిక ధరలు వ్యవసాయ పెట్టుబడులలో తక్కువ రాబడులు కారణంగా రైతులు ఆర్థికంగా వెనక పడుతున్నారని ఆయన అన్నారు. ఈ దుస్థితికి కారణం నయాఉదార వాద విధానాలని ఆయన అన్నారు. మోడీ ప్రవేశ పెట్టిన మధ్యంతర బడ్జెట్లో మహిళల అభివృద్ధికి ఏమాత్రం నిధులు కేటాయించకపోవడం. భారత ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య నిరుద్యోగం, మనదేశంలో ఇప్పుడు ఉన్న నిరుద్యోగ ఉపాధి కొరత సంక్షోభాన్ని చూసినప్పుడు యువతలో ఒక వర్గానికి సులభంగా రుణాలు అందించాలని మోడీ ప్రభుత్వ వ్యూహంఒక జోకులాగా అనిపిస్తుందని ఆయన అన్నారు. ఈ మహాసభలలో వేదికపై అధ్యక్ష వర్గంగా కేజీ రామచంద్ర కే రామచందర్, కె రమ, దినేష్ గోహైన్,ధ్రువ, రిషివ్యవహరించారు.స్టీరింగ్ కమిటీ సభ్యులుగా ప్రదీప్ సింగ్ ఠాగూర్ కెచ్చెల







రంగయ్య దేవబ్రత శర్మ, ఉమాకాంత్ వ్యవహరించారు. వివిధ రాష్ట్రాల నుండి హాజరైన అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఇతర కళా సంస్థల బృందాలు మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు హిందూ మతోన్మాద ఫాసీజం, కులతత్వం,దోపిడీపై,మహిళలు నిరుద్యోగ సమస్య,వ్యవసాయ రంగ సమస్యపై పాడిన పాటలు సభికులను అలరిం పజేశాయి

# మిర్చి మార్కెట్లో మధ్య దళారీ దోపిడీని అరికట్టాలని మంత్రి తుమ్మల కార్యాలయం ముట్టడి







## -సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ, అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా కమిటీ

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)** ఖమ్మం లోని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయాన్ని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ,అఖిల భారత రైతుకు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముట్టడించటం జరిగింది ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న మాట్లాడుతూ గత ప్రభుత్వాలు రైతుల పట్ల నిర్లక్ష్యం వహించిందని జిల్లాలో రైతులు తిరగబడితే బేడీలు వేసి జైలుకు పంపిన చరిత్ర గత ప్రభుత్వానికి ఉన్నదని అదే తరహాలో కొత్త ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు వ్యతిరేక కార్యక్రమాల చేయవద్దని రైతులకు మద్దతు ధర కల్పించి స్వామినాథన్ సిఫారసులను అమలు చేయాలని ఈ ప్రభుత్వాన్ని వారు కోరారు అదేవిధంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి రాష్ట్ర కార్యదర్శి వర్గ నాయకులు అవునూరి మధు మాట్లాడుతూ అఖిల భారత స్థాయిలో రైతాంగ ఉద్యమాలు ఒకపక్క జరుగుతా ఉన్నాయి ఎంఎస్పీ చట్టం తేవాలని రైతాంగానికి మద్దతు ధర కనీసం చింతాకు 30వేలు రూపాయలు నిర్ణయించాలని వారు అన్నారు అఖిలభారత రైతుకులి సంఘం రాష్ట్ర నాయకులు డేవిడ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎన్నికల ముందు ఇచ్చిన ఉచిత వాగ్దానాలను అమలు చేయాలని రైతాంగానికి రెండు లక్షల రుణమాఫీని తక్షణమే చేసి బ్యాంకుల ద్వారా కొత్త రుణాలను అందించాలని వారు అన్నారు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ జిల్లాల్లో రైతులు పండించిన పంటను ఖమ్మం మార్కెట్లోకి తీసుకొచ్చి అమ్ముకుంటున్నారు మార్కెట్లో ఉన్న వ్యాపారులు రైతులను నిలువునా దోపిడీ చేస్తూ మార్కెట్ మాయాజాలంతో రైతులు విలవిల కొట్టుకుంటున్నారు కింటామిర్చికి జెండా పాట 22 వెలు పాడితే అలా కొనకుండా దాన్ని 14 నుండి 16 వేల రూపాయలకు ఖరీదు చేస్తున్నారని రైతులు అడిగితే వారి అతి తెలివిని చూపి రైతులను అనేక రకాల ఇబ్బందులకు గురి చేస్తున్నారని నియమ నిబంధనలు లేకుండా ఈ ప్రభుత్వాలు రైతులతో చెలగాటం ఆడుతున్నారు అని వారు అన్నారు ఖమ్మం మార్కెట్లో జరుగుతున్న మధ్య దళారుల రూపంలో విచ్చలవిడిగా మాఫియా జరుగుతుంది కాంగ్రెస్ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతుకూరి సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బద్దారి వెంకటరామిరెడ్డి వై ప్రకాష్ ప్రజల మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంగ జిల్లా కార్యదర్శి వై జానకి జిల్లా నాయకులు ఐ వెంకన్న,జి రమేష్, సిపిఐ ఎంఎల్ న్యూడెమో ఖమ్మం నగర కార్యదర్శి పాముల మోహన్ రావు, ఎస్ కే సుబహాన్, శ్రీకాంత్, షబ్బీర్ ,ప్రసాద్,శ్రీనివాస రెడ్డి పేర %శీ% వెంకటేశ్వర్లు ఎల్లయ్య, పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి మస్తాన్ సర్వేందర్ సాయి తదితరులు పాల్గొన్నారు

